

# శ్రీరామాయణ మహా పారాయణంతో భక్తి పరిమళం

శరన్నవరాత్రుల్లో రామనామ స్మరణతో భద్రాచల క్షేత్రం ఆధ్యాత్మిక శోభ

108 మంది పారాయణదారులతో మహాపారాయణం

భద్రాచలం కల్చరల్, (ప్రభాతవార్త):

సీఎస్‌లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 01, అక్టోబర్ 2026 16 పేజీలు





# అది నీరు కాదు.. కాల కూట విషం

## ముడిపామాయిల్‌ని తడిపితే పుట్టుకొచ్చేది మొత్తం కొవ్వే

- ఇది మనుషుల అనారోగ్యానికి హేతువయ్యే "ఎఫ్ఎఫ్ఎ"
- కలెక్షన్ ఏజంట్ తన స్వార్థమే చూసుకుంటున్నాడు
- ఈ దోపిడీ ఎంత అనర్థమో తెలియడంలేదు
- ఊహకందని కెమికల్ రియాక్షన్స్
- ఓఈఆర్ పై గణనీయ ప్రభావం
- ద్రావణ సాంద్రత నిర్వీర్యమవుతుంది
- దీంతో సిపిఓ అమ్మకాలు సంక్షోభంలో పడతాయి
- దగాకోర్ రవాణాతో మొత్తం వ్యవస్థే అస్తవ్యస్తం
- పాల్వంచ..జగన్నాధపురం ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- ఆలస్యంగా మేలుకున్న ఆయిల్‌ఫెడ్
- తక్షణం షోకాజ్‌నోటీస్‌లు జారీ చేయాలని ఆదేశం
- ప్రభాతవార్త కథనంతో కదులుతున్న చీకటి దందా

ప్రభాతవార్త ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా

ముడిపామాయిల్ రవాణాలోని భారీ అవినీతి అక్రమాలను ఆధారాలతో సహా ప్రభాతవార్త వీధిన పెట్టిన నేపథ్యంలో అశ్వారావుపేట నుంచి హైద్రాబాద్ దాకా ఆయిల్‌ఫెడ్ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. తాము "వివిఐపి" ల భజనబృందం కాబట్టి తామేం చేసినా ఇక్కడ అడిగే దిక్కులేదనే ధీమాతో సాగిన దందాకి చెక్ పడింది. టిప్పర్లలో లోడైన ఎఫ్ఎఫ్‌బి ని విచ్చలవిడిగా



2వ పేజీలో...

నీళ్ళతో నింపేసి..,ఫ్యాక్టరీలకు తరలించి నిత్యం లక్షలు సంపాదించడానికి తెగబడ్డ మోసగాళ్ళు..వాళ్ళు ఎంత తురుంఖాన్‌లయినా చివరికి న్యాయం ధర్మం ముందు తలదించక తప్పదని వార్త చొరవతో మరోమారు రుజువైంది. ఆయా కలెక్షన్ సెంటర్లకు ఆరుగాలం శ్రమించి ఫ్రూట్ సరఫరా చేసిన అక్కడి రైతుల గుండెల్లో వీళ్ళు నేరుగా గునపాలు దింపినట్లే అనే ఆరోపణలు అదే రైతాంగం వైపు నుంచి ఆలస్యంగానైనా బుధవారం



# చెక్‌పోస్ట్‌లు దాటుతున్న గంజాయి!

## భద్రాచలం.. గంజాయి ట్రాన్సిట్ పాయింటగా మారింది

- పట్టుబడుతున్నది కొంతైతే.. తరలిపోతుంది కొండంత!
- మూడు వాహనాల్లో 365 కిలోలు
- ఒడిశా టు మహారాష్ట్ర.. భద్రాచలం మీదుగా
- నిఘా ఉన్నా.. ఆగని అక్రమ రవాణా
- గంజాయి గుట్టు విప్పిన డీటీఎఫ్ దాడులు
- వాహనాలు మారుతున్నా.. రూట్ మారడం లేదా?
- సరిహద్దుల్లో నిఘా.. మార్గమధ్యంలో అక్రమ రవాణా
- పట్టుబడిన సరుకు రూ.1.82 కోట్లు

**భద్రాచలం, ప్రభాతవార్త:** సరిహద్దుల్లో ఎన్ని చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా.. నిఘా వ్యవస్థను ఎంత పటిష్టం చేసినా.. ఒడిశా, ఆంధ్ర సరి హద్దుల నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా కొనసాగు తూనే ఉంది అన్న ప్రశ్నలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మంగళవారం భద్రాచలం పరిసరాల్లో వరుసగా రెండు వాహనాల్లో భారీగా గంజాయి పట్టుబడటం, ఈ నిందితుల సమాచారంతో ఖమ్మంలో మరొక వాహనం గంజాయి పట్టు పడటం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది.

సీఎస్‌లో...

## వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ

# ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి



సీఎస్‌లో...

లతో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి

# ముగ్గురు మంత్రులున్న ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి మారేదెప్పుడు?

- డాక్టర్ల గదులకు మాత్రం తక్షణ మరమ్మతులు..
- రోగుల భద్రతపై మాత్రం నిర్లక్ష్యమా?
- పెచ్చులూడుతున్న స్లాబ్‌లు..



16లో...

# అది నీరు కాదు కాలకూట విషం !!

### మొదటి పేజీ తరువాయి..

వినిపించాయి. తాజా పర్యవసానాలతో అదే శ్రామికులు తమంతట తాముగా ఈ అక్రమాలపై యుద్ధం చేసేందుకు స్వచ్ఛందంగా సంఘటితమవుతున్నట్లు వస్తున్న వార్తలు ముదావహం. సరే..ఈ రెండు కలెక్షన్ సెంటర్లతో పాటుగా తత్తిమా వాటి సంగతి త్వరలో తేలుతుంది. ఎంత కాలంగా వీళ్ళిలా నీళ్ళు నింపి అటు ఫెడరేషన్నీ ఇటు రైతునీ నిలువునా దోచుకుంటున్నారో ప్రభాతవార్త త్వరలో సమగ్ర వివరాలతో సహా వెల్లడించడం జరుగుతుంది. దీన్ని కాసేపలా పక్కన పెడితే..ఈ కలెక్షన్ ఏజంట్లు కేవలం తమ స్వలాభాన్ని మాత్రమే చూసుకుం టున్నారు. ఫ్రెష్‌ఫ్రూట్ బంచెస్ మీద పరిధులు దాటి ఈ విధంగా అంగుళం పైపుతో నీళ్ళు కొట్టేస్తే ఆ సరుకు ఎందుకూ పనికిరాదనే విషయం వాళ్ళకి తెలియడంలేదు. ఈచర్య కారణంగా ఎంతటి విష పధార్ధంగా అది మారుతున్నదో గ్రహించడంలేదు. తద్వారా మానవాళి ఆరోగ్య మనుగడకి ఎంత కంటకంగా తయారవుతున్నారో కూడా వాళ్ళు ఒక్కసారయినా ఆలోచించడంలేదు. దీనికి సంబంధించిన వివరాలను చర్చిద్దాం.

### నీరు కాదది కాలకూట విషం

ముడి పామాయిల్ పండ్ల (ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్) భౌతిక ధర్మానికి (ఫిజియొలాజికల్ క్యారెక్టర్) ఓ సహజసిద్ధమైన ప్రత్యేక గుణం ఉన్నది. అది పంటకొచ్చిన కేవలం కొద్దిగంటల్లోనే దాన్ని గానుగ ఆడేయాలి. లేకపోతే నిముషాలు గడిచేకొద్దీ అతి వేగంగా కొవ్వుకణాలు (ర్యాపిడ్ లైపొలిసిస్ ఎఫ్ఎఫ్ఎ) వృద్ధి చెందుతాయి. ఇదే సమయంలో ఈ ఫ్రూట్‌కి అనవసర నీటి తాకిడి తోడైతే ఇక అగ్నికి ఆజ్యం పోసినట్లేనని శాస్త్రీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలా అనవసర సమయంలో గెలల మీద పెద్దఎత్తున నీరు చేరితే ఈకారణంగా ఏర్పడే రసాయనిక చర్య., పండులోని ఇన్నర్ సెల్ వాల్స్‌ని విఛ్ఛిన్నం చేస్తుందని దీంతో "ఏక్టివ్ ఎండోజెనియస్ ఎంజైమ్" విడుదల అవుతుందని అధ్యయనాలు చెప్పాయి. దీన్నే "లిపేస్" అని వ్యవహరిస్తున్నారు. ఇదిగో ఇలాంటి దశలోనే కలెక్షన్ ఏజంట్లు తమ దోపిడీ కోసం.., లోడైన ఎఫ్ఎఫ్‌బి టిప్పర్లలో నీళ్ళు నింపేసి.,వ్యవస్థ మొత్తాన్నీ నిలువునా నిప్పెట్టి తగలెట్టేస్తున్నారు. దీంతో ప్రాసెసింగ్ అయ్యాక సిపిఓ లో "తీపి రుచి కలిగి రంగు లేని ద్రావణం (గ్లిసిరాల్)" వచ్చి చేరుతుంది. అంటే పామాయిల్ పండు యొక్క మధ్య పొరభాగమంతా సిపిఓ అందించాల్సి ఉండగా.,అక్కడ పూర్ మెసోకార్ప్ ఆయిల్ పుట్టుకొస్తుంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే నాణ్యమైన సిపిఓ దక్కకపోగా.,డిటొరేషన్ ఆఫ్ బ్రీచెబిలిటీ ఇండెక్స్ కి దారితీస్తుంది. అదే సమయంలో విపరీతమైన ఫ్రీఫ్యాటెడ్ ఏసీడ్స్(ఎఫ్ఎఫ్ఎ) పెరిగిపోయి.,సిపిఓ మార్కెటింగ్ మీద తీవ్ర ప్రభావం పడుతుంది. దీన్ని కొనుగోలు చేసే వ్యాపారులు అసలీ క్రూడ్‌లో ఎంత శాతం కొవ్వు ఉన్నదో సరిచూసుకున్నాకే కొనుక్కుంటారు. పరిమితికి మించి ఫ్యాట్ ట్రేస్ అయితే చాలా తక్కువకి (రిబేట్) అడుగుతారు. ఆయిల్‌ఫెడ్ కూడా గత్యంతరం లేని పరిస్థితుల్లో తెగనమ్ముకోక తప్పని దుస్థితి దాపురిస్తుంది. ఆకారణంగా క్రూడ్‌పామాయిల్లో ఆయిల్ డెనిసిటి తగ్గిపోయి 20 నుంచి 25 శాతం దాకా నాణ్యత డిగ్రేడ్ అవుతుంది. ఇది ముడిపామాయిల్ పండ్లకు ఉండే సహజసిద్ధ లక్షణమని ఇంతకుముందే చెప్పుకున్నాం. కాబట్టి నీళ్ళు కొడితే జరిగేది అనర్ధమే. దీనిద్వారా ఉత్పన్నమయ్యే కొవ్వు పధార్ధాలు వంటనూనెల్లో చేరిపోతాయి. అలాంటి వినియోగం వల్ల మనుషుల ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటాయనేది ఇప్పటికే అందరికీ తెలిసిన విషయం. అంటే ఏ సమయంలో ఏం చేయకూడదో సరిగ్గా వీళ్ళు అదే పనికిమాలిన పని చేసి భ్రష్టుపట్టిస్తున్నారన్నమాట.

### ఆయిల్‌ఫెడ్ చేయాల్సిన పనులేమిటి

కలెక్షన్ సెంటర్లనుంచి ఫ్యాక్టరీలకు వస్తున్న ఎఫ్ఎఫ్‌బి ట్రాన్స్‌పోర్ట్ టిప్పర్ల బరువు మీద ఆయిల్‌ఫెడ్ విధిగా కన్నేసి ఉంచాలనే నిబంధనలున్నాయి. ఫెడరేషన్‌తో పాటు వ్యవసాయ మంత్రిత్వశాఖకూ ఈ బాధ్యత ఉన్నది. ఎక్కడైనా ఎవరైనా తేడా చేస్తే చట్టపర,ఆర్ధికపర, క్రమశిక్షణా చర్యలు తప్పకుండా తీసుకోవాలని ఆ నిబంధనల్లో పొందుపరిచారు. సిబ్బంది ఈ కలెక్షన్ సెంటర్ల లావాదేవీలపై విధిగా త్రైమాసిక ఆడిటింగ్ జరపాల్సి ఉన్నది. దీంతో ఎప్పటికప్పుడు లోపాలు స్పష్టంగా కనపడతాయి. ఎప్పుడో ఐదారేళ్ళకు ఇలాంటి కుంభకోణాలు వీధిన పడ్డాక చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా స్పందిస్తే..ఇన్నేళ్ళకు సంబంధించిన వివరాలను సమీకరించడం.,సమీక్షించడం కష్టమవుతుంది. ఈ లాప్సెస్ వల్ల మోసగాళ్ల సాంకేతికంగా తప్పించుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఏదేని ఏజెంట్ ఈవిధంగా మాల్‌ప్రాక్టీసెస్ చేసి కృత్రిమ బరువులు సృష్టించి.,తప్పులు చేస్తే వాళ్ళ ఏజెన్సీ తక్షణం రద్దు చేయాలని ఆ నిబంధనల్లోని ప్రధాన అంశం. ఇలాంటి గైడ్‌లైన్స్‌ని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అస్సలు అనుసరించకపోవడం వల్లనే మోసగాళ్ల పేట్రేగిపోతున్నట్లు ఆరోపణలున్నాయి.

### ఈ రెండు సెంటర్లకు షోకాజ్ నోటీస్‌లు

నిన్నటి వార్తలో ప్రభాతవార్త సమస్త ఆధారాలతో బయటపెట్టిన కుంభకోణాలపై ఆయిల్‌ఫెడ్ తీవ్రంగా స్పందించింది. తక్షణం దీనిపై విచారణ జరిపించేందుకు నివేదిక అందించాలని హైద్రాబాద్ అశ్వారావుపేట ని ఆదేశించినట్లు తెలిసింది. పాల్వంచకు సంబంధించి ఇప్పటికే గతంలో ఓమారు వార్నింగ్ ఇవ్వగా..,తిరిగి అదే తప్పు జరిగిన దానిమీద కూడా ఉన్నతాధికారులు దృష్టి పెట్టారట. అప్పటి క్షమార్పణ లేఖలనూ నివేదికతో జోడించాలని సూచించినట్లు చెబుతున్నారు. రేపటినుంచీ రవాణా అక్రమాలపై మరిన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించడం జరుగుతుంది.

# సఫాయి మిత్రల ఆరోగ్యమే ప్రథమం..!

**పాము, జంతు కాట్లపై అప్రమత్తత అవసరం..**

**డీఎంహెచ్‌ఓ తుకారం రాథోడ్**




కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

పట్టణాలు, గ్రామాల పరిశుభ్రతలో కీలకంగా పనిచేస్తున్న సఫాయి మిత్రలు తమ ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. బుధవారం కొత్తగూడెంలోని ఓల్డ్ కొత్తగూడెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అనంతరం నిర్వహించిన సఫాయి మిత్ర–సేఫ్టీ అండ్ డిగ్నిటీ క్యాంపులో పాల్గొని అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం, సురక్షితమైన తాగునీరు వినియోగించడం, పరిసరాల పరిశుభ్రతను పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్కలు లేదా ఇతర జంతువులు కరిచినా, పాము కాటు సంభవించినా ఆలస్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం పొందాలని స్పష్టం చేశారు. మంత్రాలు, మూఢనమ్మకాలు, శాస్త్రీయ ఆధారం లేని చికిత్సలతో సమయం వృథా చేయకూడదని సూచించారు.

### యూపీహెచ్‌సీలో రికార్డుల పరిశీలన

ఓల్డ్ కొత్తగూడెం యూపీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ వివిధ రికార్డులు, రిజిస్టర్లు, ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు. గర్భిణీల ప్రసవ అంచనా తేదీలతో కూడిన ఈడిడి క్యాలెండర్‌ను మూడు నెలల వివరాలతో ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయోగశాలను పరిశీలించిన ఆయన మలేరియా, డెంగ్యూ నిర్ధారణకు అవసరమైన టెస్టింగ్ కిట్లు తగినంతగా అందుబాటులో ఉండేలా స్టాక్‌ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రికార్డులు, స్టాక్ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.

### సిబ్బందికి గుండె ఆరోగ్యంపై అవగాహన

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోనూ సిబ్బందికి ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గుండె సంబంధిత సమస్యలకు దారితీసే నిరక్ష్యాల్లను వివరించి, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుకృత, డాక్టర్ జాన్సీ రామ్, డాక్టర్ కృష్ణ కుమారి శేఖరం బంజార, మున్సిపల్ మేయర్ గణేష్, కమిషనర్ సుజాత, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సఫాయి మిత్రలు పాల్గొన్నారు.

# రూ.1.82 కోట్ల గంజాయి పట్టివేత

**365 కిలోల మాదకద్రవ్యం స్వాధీనం.. నాలుగు మంది అరెస్ట్ లారీ, కారు, బైక్, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం**

భద్రాచలం క్రైమ్, సెప్టెంబరు 30(ప్రభాతవార్త):

ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. భద్రాచలం, ఖమ్మం2 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 365 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1.82 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి లారీ, హ్యుందాయ్ వెర్నా కారు, హీరో బైక్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టగా తొలుత హీరో బైక్‌లో 9 కిలోల గంజాయి పట్టుబడింది. బైక్‌పై ఉన్న ఒడిశాకు చెందిన దివాకర్ మండల్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, వెనుక వస్తున్న హ్యుందాయ్ వెర్నా కారులో మరో 100 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. కారులో ఉన్న సుమన్ పాల్‌ను కూడా అరెస్టు చేశారు.

వీరిచ్చిన సమాచారంతో ఖమ్మం2 ఎక్సైజ్ పరిధిలోని కరుణగిరి వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపి ఉన్న అశోక్ లేలాండ్ లారీని అధికారులు తనిఖీ చేశారు. లారీ ట్రాలీలో దాచిన 263.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్ రాజశేఖర్ మాఝీ, క్లీనర్ బ్రిజన్ సానాలను అరెస్టు చేశారు. గంజాయి అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# విజయవంతం అయిన ఉచిత మెగా వైద్య శిబిరం

సారపాక, ప్రభాతవార్త:

ప్రజా ఆరోగ్య సేవా సం ఆధ్వర్యంలో మోక్షిత డెంటల్, డయాబెటిక్ అండ్ జనరల్ హాస్పిటల్, సారపాక, పద్మావతి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, భద్రాచలం సహకారంతో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పిఏఎస్ఎస్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ ఎస్. మురళీకృష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి ఎస్సై మేడాప్రసాద్ స్థానిక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మేడా ప్రసాద్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు, మందులు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ తదితర వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నెలకు ఒకటి, రెండు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో 134 మందికి వైద్య పరీక్షలు, చికిత్సలు, వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నదారి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ మందా నాగరాజు, యడారి శివరామకృష్ణ పాల్గొన్నారు.

# రాకేష్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 30)




పదవిలేకున్నా నిత్యం ప్రజలమధ్యలో ఉంటూ నిరుద్యోగులకు ఉద్యోగాలు పేద నిరుద్యోగులకోసం పోటీ పరీక్షల కు మెటీరియల్ సమకూర్చుతూ వారి విద్యాభివృద్ధికోసం విద్యార్ధుల ఫీజ్ రియాంబర్స్ మెంట్ కోసం వారి పక్షాన పోరాడే విద్యావంతుడు రాకేష్ రెడ్డి ని ఎం ఎల్ సి గా గెలిపించేందుకు బారీ ఎత్తున గ్రాడ్యుయేట్స్ని ఓటు నమోదు చేపించి ఆయన గెలుపుకోసం పని చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానె రామకృష్ణ పిలుపునిచ్చారు బుదవారం లక్ష్మీ నగరం గ్రామంలోనున్న ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ ఎన్నిక కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాసంపదను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాకేష్ రెడ్డి గెలుపుతో పార్టీ సత్తా చూపాలని ఈ ఎన్నికనుండే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానుందని ఎద్దేవా చేశారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ మండల కన్వీనర్ కణితి రాముడు కో కన్వీనర్ జానీ పాషా లీగల్ అడ్వైజర్ కొత్త మల్లేశ్వరరావు నాయకులు తునికి కామేష్ దామెర్ల శ్రీనివాస్ కొత్తూరు సీతారామారావు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**హైవే అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి**

**అనాథగా మిగిలిన ఆశ... కార్యకర్త**

**మృతదేహంతో జాతీయ రహదారిపై**

**రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు**

**కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**

**తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలంలోని జాతీయ రహదారి పై ఉన్న సెంటర్ లైటింగ్ వెలిగించకుండా హైవే అధికారులు నిర్లక్ష్యం చూపడంతో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ నిండు ప్రాణం బలైన ఘటన చోటు చేసుకున్నది వివరాల్లోనికి వెళితే చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామం మూలమలుపు వ మట్టి టిప్పర్ యువకున్ని బలంగా ఢీకొట్టడంతో యువకుడు దుర్మరణం చెందిన ఘటన అందరిని కంటతడి పెట్టించింది కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త జనగాం రుక్మిణి, కుమారుడు జనగాం లిఖిత్ సాయి మురళి (26) బుధవారం సాయంత్రం 7



గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి తన పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో అయ్యన్నపాలెం గ్రామ మూలమలుపు వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో జాతీయ రహదారిపై వెనుక నుండి వచ్చిన సీతారామ ప్రాజెక్టు కెనాల్ కు సంబంధించిన మట్టి టిప్పర్ యువకున్ని బలంగా ఢీ కొట్టడంతో సుమారు కొన్ని మీటర్ల మేర ఈడ్చు కెళ్లడంతో యువకుడు తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు, మృతుడు తండ్రి జనగాం కుమారస్వామి కరోనా మహమ్మారికి బలి కావడంతో , తల్లి రుక్మిణి ఇద్దరి పిల్లలతో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తూ వస్తుంది. ఇటీవలే కూతురు వివాహం చేసింది. కుమారుడు ఐటిఐ చదువుకుంటూ కాలనీ సమయంలో ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉండేవాడు ఒక్కగానొక్క కొడుకు, అటు భర్త ఇద్దరు చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. అందరితో



కలివిడిగా ఉండే యువకుడు ఒక్కసారిగా రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గ్రామస్తులు కన్నీరుగా విలపిస్తున్నారు. రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థానానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తరలించే ప్రసక్తే లేదంటూ నినాదాలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని మృతుడు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఆందోళనకారులు నిరసన కార్యక్రమం చేపట్టారుఇది ఇలా ఉండగా ఈ ప్రమాదం జరగడానికి కారణం ముమ్మాటికి హైవే అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందంటూ మృతుడు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపించారు వెంటనే హైవే అధికారులు ఘటనా స్థలానికి చేరుకోవాలని నినాదాలు చేసినారు దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




## ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేసిన అన్నకు జీవిత ఖైదు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

చెరువుమాధారం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన నాగరాములు అలియాస్ నాగరాజు ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేసిన కేసులో అన్న కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన నాగరాములు(అన్న), రెడ్డిబోయిన రామలింగం (తమ్ముడు) మధ్య తండ్రి ఆస్తి కోసం వివాదం జరుగుతుంది. 2022 జూన్ 9 న జరిగిన గొడవలో కోపోద్రిక్తుడైన అన్న నాగరాములు తమ్ముడు రామలింగం పై కర్రతో దాడి చేసి హత్య చేశాడు. భార్య సరోజ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ప్రవంతి కేసు నమోదు చేయగా కూసుమంచి సీఐ సతీష్ విచారణ చేపట్టారు. కేసు కు సంబంధించిన ఆధారాలను సేకరించి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. న్యాయస్థానం విచారణ పూర్తైయిన తరువాత తమ్ముడి ని హత్య చేసిన నాగరాములు కు జీవిత కాలం శిక్ష ఖరారు చేస్తూ బుధవారం న్యాయమూర్తి శీనయ్య తీర్పు వెలువరించారు. విచారణలో బాధ్యతగా కానిస్టేబుల్ యం.రామారావు వ్యవహరించారు.

## రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మురళీ

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30



రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రేషన్ డీలర్ గోళ్ల మురళీ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఖమ్మం జిల్లాలో రేషన్ డీలర్ల బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు గోళ్ల మురళీ రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని సంఘం రేషన్ డీలర్లు అభినందనలు తెలియజేశారు.

## రేజోనెన్స్ శ్రీనివాస నగర్ విద్యార్థుల విజయ కేతనం

ఖమ్మం విద్యా విభాగం ప్రభాత వార్త:




ఖమ్మం మండల స్థాయిలో సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించిన సౌత్ మండల్ లెవెల్ గేమ్స్ లో రేజోనెన్స్ విద్యార్థులు ప్రతిభ చూపి మండల స్థాయిలో సెలెక్ట్ అయ్యారు. ఈ పోటీలలో విద్యార్థులు అండర్ 17 విభాగంలో పవన్ కుమార్ కబ్బడి, అండర్ 17 విభాగంలో కృష్ణ చైతన్య, , ప్రశాంత్,శ్రావణ్ కుమార్ వాలీ బాల్, అండర్ 14 కృష్ణ ప్రసాద్, జ్ఞానేశ్వర్ వాలీ బాల్ పోటీ లో సెలెక్ట్ అయ్యారు .విద్యార్థుల విజయం పట్ల పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమా మాటాడుతూ.. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించేలా ప్రోత్సహిస్తూ విద్యార్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తామని అన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఫ్యూచర్ జెన్ స్కూల్ విద్యార్థులు ఎంపిక..

తల్లాడ, సెప్టెంబర్ 30 (ప్రభాత వార్త): కొత్తగూడెం క్లబ్ లో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఎంపికల పోటీలు అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు నిర్వహించారు. ఈ పోటీలలో తల్లాడ ఫ్యూచర్ జెన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరచి అండర్ 14 బాలుర విభాగం నుండి సుమిత్ జాట్ 67, అండర్ 17 విభాగం నుండి మహేంద్ర కుమార్ 80, నాగ ఉదయ్ జస్వంత్ 46 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులను, పి ఈ టి జవ్వాజి దిలీప్ కుమార్ ను స్కూల్ కరస్పాండెంట్ వీరంకి సబిత అభినందించి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్‌ను ప్రేమ పేరుతో వేధించిన యువకుడికి మూడేళ్ల జైలు శిక్ష

**రూ.5 వేల జరిమానా విధించిన ఖమ్మం కోర్టు**

ఖమ్మం న్యాయవిభాగం, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):

మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన కేసులో నిందితుడికి ఖమ్మం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. ఖమ్మం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో ఈ తీర్పు వెలువడింది.పోలీసుల వివరాల ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన చెకూరి శ్రీకాంత్ (20) మైనర్ యువతిని ప్రేమ పేరుతో వేధించినట్లు ఫిర్యాదు అందడంతో 2023లో ఖమ్మం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 82/2023, ఎస్సీ నంబర్ 33/2023 కింద కేసు నమోదైంది.ఐపీసీ సెక్షన్లు 354(ఎ), 354(డి), పోక్సో చట్టం2012లోని సెక్షన్ 8 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసును విచారించిన ఖమ్మం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ పుల్లభట్ల పొగడ కృష్ణ అర్జున్ నిందితుడిని దోషిగా నిర్ధారించి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు.కేసు దర్యాప్తును ఖమ్మం వన్‌టౌన్ ఎస్ఐ ఎస్.శ్రీకాంత్ నిర్వహించారు. ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్‌కుమార్‌రెడ్డి వాదనలు వినిపించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి సహకరించారు. కోర్టు లైజన్ బాధ్యతలను ఎస్ఐ కె.శ్రీకాంత్ నిర్వహించగా, హోంగార్డ్ ఆఫీసర్ ఎం.అయూబ్ సహకరించారు.కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్, కోర్టు లైజన్ విధుల్లో సమర్థవంతంగా పనిచేసిన అధికారులు, సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## డిఇఓ గా బాధ్యతలు స్వీకరించిన వాసంతి

**జిల్లాకలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఇఓ**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 30, ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లా విద్యా అధికారి గా డి. వాసంతి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.



## గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురికి పదేళ్ల జైలు

**రూ.లక్ష చొప్పున జరిమానా**

**101 కిలోల గంజాయి స్వాధీనం**

ఖమ్మం న్యాయ విభాగం ,ప్రభాతవార్త:

గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు నిందితులకు పదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తూ ఖమ్మం ఇన్‌చార్జి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున బుధవారం తీర్పు చెప్పారు.రైల్వే స్టేషన్‌లో పట్టుబడిన ముఠా2022 సెప్టెంబర్ 6న ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 2 వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా ఆరు బ్యాగుల్లో 38 ప్యాకెట్లలో 101 కిలోల గంజాయి బయటపడింది.మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేష్ కిరార్, రాజ్‌కుమార్ రాజ్‌పుత్, హరి ఓం, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పూనందేవిలను పోలీసులు అరెస్టు చేశారు.అత్యాశతో అక్రమ రవాణాతక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయించేందుకు తరలించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయస్థానం నిందితులు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించింది.ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్‌కుమార్‌రెడ్డి వాదించగా పోలీసు సిబ్బంది సహకరించారు.

## హత్య కేసులో జీవిత ఖైదు

ఖమ్మం న్యాయవిభాగం, ప్రభాతవార్త:

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం ప్రత్యేక మహిళా కోర్టు-కమ్ ఐదో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వాసుకుల శ్రీనయ్య తీర్పునిచ్చారు.నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 108/2022, ఎస్సీ నంబర్ 88/2024లో రెడ్డిబోయిన నాగ రాములు అలియాస్ నాగరాజు (45) నిందితుడిగా ఉన్నాడు.ఐపీసీ 302 సెక్షన్ కింద నేరం రుజువు కావడంతో న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది.అదనంగా రూ.1,000 జరిమానా, చెల్లించని పక్షంలో మరో మూడు నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా సీఐ కె. సతీష్ వ్యవహరించారు.ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. ఉపేందర్ వాదనలు వినిపించారు.కోర్టు పీసీ ఎం. రామారావు, కోర్టు లైజన్ ఎస్ఐ కె. శ్రీకాంత్, హోంగార్డు ఎస్. సీతయ్య కేసు ప్రక్రియలో పాల్గొన్నారు.హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడటంతో పోలీసులు, ప్రాసిక్యూషన్ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.




## విధి నిర్వహణలో ప్రమీల బాయ్ సేవలు అమోఘం

### 39 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు

భద్రాచలం, సెప్టెంబరు 30(ప్రభాతవార్త):



గిరిజన సంక్షేమ శాఖలో 39 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్ సేవలు అభినందనీయమని ఐటీడీఏ పీవో బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రమీల బాయ్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ఉద్యోగానికి మాత్రమేనని, జీవితానికి కాదని అన్నారు. 1987లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరిన ప్రమీల బాయ్ 1998లో సీనియర్ అసిస్టెంట్‌గా, 2013లో సూపరింటెండెంట్‌గా పదోన్నతులు పొందారని తెలిపారు. 2018లో భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో చేరి ఎనిమిదేళ్లపాటు పర్యవేక్షకురాలిగా విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. మృదుస్వభావంతో సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని రాహుల్ ఆకాంక్షి ంచారు. అనంతరం ప్రమీల బాయ్‌కు ఉద్యోగ విరమణ పత్రాన్ని అందజేసి, ఇన్‌చార్జి పర్యవేక్షకుడిగా నియమితులైన రామకృష్ణారెడ్డికి నియామక పత్రాన్ని అందించారు. అధికారులు, సిబ్బంది ప్రమీల బాయ్ దంపతులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏపీవో డేవిడ్ రాజ్, ఈఈ మధుకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### సర్పంచ్ బొర్రా సుభద్ర

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ బొర్రా సుభద్ర అన్నారు.మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేసి, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ బొర్ర సుభద్ర, సిడిపిఒలు అతిథులుగాహాజరయ్యారు .ఈ సందర్భంగా సర్పంచ్ బొర్రా సుభద్ర మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. పోషణ మాసం కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన తల్లి ద్వారానే ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తాడని, చిన్నారుల ఎదుగుదలకు సరైన పోషకాహారం కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఐటీసీ అనుబంధ సంస్థ ప్రతినిధులు, మహిళలు, గర్భిణీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి

### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన డీఈఓ శంభు ప్రసాద్

భద్రాచలం, ప్రభాతవార్త:

భద్రాచలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి శంభు ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల పఠన సామర్థ్యం, హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, విద్యా వాతావరణం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన డీఈఓ.. రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. క్రమబద్ధమైన ప్రణాళికతో



చదువుతూ, ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన పలు సూచనలు చేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం పాఠశాల హాజరు పట్టికను, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా, ప్రశాంతమైన వాతావరణంతో ఉండటాన్ని ప్రశంసించారు. విద్యార్థులకు చక్కటి విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల సందర్శనకు గుర్తుగా ప్రధాన భవనం ఎదుట డీఈఓ శంభు ప్రసాద్ పారిజాత మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నాటిన ఈ మొక్క విద్యార్థుల్లో పచ్చదనం, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించేలా నిలవనుంది. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. డీఈఓ ఆకస్మిక పర్యటనతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం: ప్రభాత వార్త (సెప్టెంబర్ 30)

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని భద్రాచలం శాసన సభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు దుమ్ముగూడెం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇటీవల వివాహం చేసుకున్న కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ అర్హులైన లబ్ధిదారుల 52 మంది కుటుంబాలకు 52,06,032 రూపాయలతో



మంజూరైన చెక్కులను అందిస్తున్నామనిఅర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు,ల ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలక వెంకటరమణరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లంక అబ్బులు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మోతుకూరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమట్టా శివాజీ పూజారి సూర్య చంద్రరావు కుంజా శ్రీనివాసరావు దర్శి సాంబశివరావు కెల్లా శేఖర్ గద్దం బాలాజీ తోట రమేష్ సోడె తిరుపతిరావు కొమ్ము రంజిత్ జెట్టి రామకృష్ణ రాయపూడి అనిల్ లంక రాంప్రసాద్ సర్పంచ్ లు మట్టా వెంకటేశ్వరరావు పొడియం సుబ్బారావు తునికి జయరావు కుర్సం రవి సోడె శ్రీను తుర్రం నవీన్ పూనెం విజయకుమారి పర్సిక తులసమ్మ పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు

# పాఠశాలల అభివృద్ధికి బెక్కంటి కృషి అభినందనీయం

### బెక్కంటి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 30)

మారుమూల ప్రాంతం నుండి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకొని ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత శిఖరాలలో ఉండే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దిన గొప్ప ఉపాధ్యాయుడు బెక్కంటి






శ్రీనివాసరావు అని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ కొనియాడినారు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురంలో జరిగిన ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశానికి భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా విద్యాశాఖ అధికారి శంభు ప్రసాద్ హాజరై బెక్కంటికి ఘన సన్మానం చేశారుఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ బెక్కంటి శ్రీనివాసరావు పనిపట్ల కలిగిన అంకితభావము క్రమశిక్షణ ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని పెంచాయని అభినందించారుచర్ల, పినపాక, అశ్వాపురం, ములకలపల్లి ఎంఈఓ లు మాట్లాడుతూ స్టేట్ రిసోర్స్ గ్రూప్ పర్సన్ గా గణిత ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయులుగా ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్న బెక్కంటి రెండు నెలలు ఎంఈఓ పనిని తన వాగ్ధాటితో లౌక్యంతో పట్టుదలతో విధులు నిర్వర్తించారని తను అనుకున్న పనిని నెరవేర్చేదాక నిద్రపోని గొప్ప వ్యక్తి బెక్కంటి అని తన వ్యక్తిగత పనుల కంటే తన పాఠశాల పనులకు విద్యా వ్యాప్తికి గిరిజన ప్రాంతంలో గణనీయమైన కృషి చేశారని పాఠశాలకి కావలసిన మౌలిక వసతులు ఏమైనా సమకూర్చాలంటే బెక్కంటి శ్రీనివాసరావుకు మరి ఎవరు సరిలేరని బెక్కంటి సేవలను కొనియాడారుబెక్కంటి శ్రీనివాస్ రావు తన చిన్ననాటి ఏడవ తరగతి గురువుకు సాష్టాంగ ప్రణామములు చేసి వారిని సన్మానం చేశారు తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తనను ఒక జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా స్థానాన్ని కల్పించిన ఈ మన్యం ప్రాంతానికి రుణపడి ఉంటానని తన జీవితంలో విద్యావ్యాప్తికి తను చేసే ప్రతి పనిలో సహకరించిన అభిమానులకు శ్రేయోభిలాషులకు ఉపాధ్యాయులకు, ముఖ్యంగా అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలను ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అనేకమంది ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## మామిళ్లగూడెం అర్బన్ పీహెచ్‌సీని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు

**ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 30(ప్రభాత వార్త )**

ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ డి.రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కేంద్రంలో జరుగుతున్న సాధారణ వ్యాక్సినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రంలోని ఓపీ, ల్యాబ్ మరియు వ్యాక్సినేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వైద్య సిబ్బందికి ఇమ్యునైజేషన్ షెడ్యూల్,టీకాల అనంతరం చాలా అరుదుగా తలెత్తే దుష్ప్రభావాలకు సమర్థవంతమైన నిర్వహణపై పలు కీలక



సూచనలు చేస్తూ రీఎడ్యుకేట్ చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ!! గర్భిణుల సంరక్షణ కోసం ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ల శాతాన్ని మరింతగా పెంచాలని ఆదేశించారు. పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు మరియు నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపి, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మామిళ్లగూడెం యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ శ్రావ్య, సీహెచ్‌వో సంధ్యారాణి, నర్సింగ్ ఆఫీసర్ నాగమ్మ, ఫార్మసిస్ట్ పి. లక్ష్మి, అకౌంటెంట్ నాగాలక్ష్మి, ఏఎన్‌ఎంలు రాజేశ్వరి, హేమలత, దయామణి, నాగరాణి, చంద్రమణి, భవాని మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండున్నరేళ్లలో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా . ఖమ్మం.సర్కిల్ పరిధిలో గత రెండున్నరేళ్లుగా విస్తృత స్థాయిలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ .. ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు . లోడ్ పెరిగే అవకాశాన్ని ముందే గుర్తించి 10 వ్నిృ పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్య పెంపు, 17 అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ల పెంపు, 2316వ్నిృ ట్రాన్స్ఫార్మర్ల సామర్థం పెంపు , 1478 వ్నిృ అదనపు ట్రాన్స్ఫార్మర్ల సామర్థం పెంపు చేపట్టి క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేశామని వివరించారు.

**కొత్త సబ్స్టేషన్లతో పెరిగిన సరఫరా సామర్థం**

విద్యుత్ అవసరాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో 5 వ్నిృ కొత్త 33/11 కేవీ సబ్స్టేషన్ల ఏర్పాటు చేశామని చెప్పారు. కొత్త సబ్స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా దూరం తగ్గడంతో పాటు సంబంధిత ప్రాంతాల్లో వోల్టేజ్ మెరుగుపడ్డదని చెప్పారు. కొత్త సబ్స్టేషన్ల ఏర్పాటుతో ఇప్పటికే ఉన్న సబ్స్టేషన్లపై లోడ్ను విభజించడం సాధ్యమయ్యిందని, . దీంతో ఓవర్లోడింగ్ను నియంత్రించి, భవిష్యత్లో పెరిగే విద్యుత్ అవసరాలను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనేలా నెట్వర్క్ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు కెపాసిటర్ బ్యాంకులు, జుదితీలు, బ్రేకర్ల ఏర్పాటువివిధ సబ్స్టేషన్లలో 8 వ్నిృ కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశామని, ఇవి రియాక్టివ్ పవర్ నిర్వహణలో సహకరించడంతో పాటు వోల్టేజ్ ప్రొఫైల్ను మెరుగుపరచడానికి దోహదపడుతున్నాయన్నారు. అదేవిధంగా సబ్స్టేషన్లలో .39 వ్నిృ వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లు (జుదిత్బీ), ఏర్పాటు చేశామని, వీటి ద్వారా లోపాలను వేగంగా గుర్తించి సంబంధిత విద్యుత్ విభాగాన్ని వేరు చేయడం, పరికరాలను రక్షించడం, విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించడం సాధ్యమవుతోందన్నారు .

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ నెట్వర్క్**

విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని టిజిఎస్పిడీసీఎల్ పంపిణీ నెట్వర్క్ను ముందుగానే బలోపేతం చేస్తోందని, కేవలం ప్రస్తుత లోడ్ను తీర్చడమే కాకుండా రాబోయే సంవత్సరాల్లో పెరిగే విద్యుత్ డిమాండ్ను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్‌లో పౌర సేవలు కుంటుపడ్డాయి

**వీధిలైట్లు, పారిశుధ్య సమస్యలను**

**తక్షణమే పరిష్కరించాలి**

**బీఆర్ఎస్ నగర నాయకుల డిమాండ్**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30..:**

ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో నెలల తరబడి వీధిలైట్లు వెలగకపోవడం, పారిశుధ్య సమస్యలు పేరుకుపోవడం, పౌర సేవలు సక్రమంగా అందకపోవడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు ఖమ్మం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రధానంగా నగరంలోని పలు డివిజన్లలో మూడు, నాలుగు నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాడైన లైట్లకు మరమ్మతులు చేయడం లేదా కొత్త లైట్లు ఏర్పాటు చేయడం లేదని నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక చెత్త, మురుగు పేరుకుపోవడంతో దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో ముందస్తు పారిశుధ్య చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ అధికారులు తగిన స్థాయిలో చర్యలు



తీసుకోవడం లేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు పరిమితమవుతున్నారనే విమర్శలు ప్రజల్లో ఉన్నాయని, అయితే క్షేత్రస్థాయిలో పౌర సమస్యల పరిష్కారంపై మరింత దృష్టి అవసరమని అన్నారు.గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో తెల్లవారుజామునే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులను వెంటబెట్టుకుని నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులను అప్రమత్తం చేసేవారని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు.ప్రస్తుతం వీధిలైట్లు, పారిశుధ్యం, పౌర సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక పౌర సేవలను మెరుగుపరచడంలో నిర్లక్ష్యం కొనసాగితే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, పసుమర్తి రామ్మోహన్ మాటేటి నాగేశ్వరరావు, బుర్రి వెంకట్, దండా జ్యోతి రెడ్డి, మెంతుల శ్రీశైలం, బుర్రి వినయ్, ఆరంపుల వీరభద్రం, చెన్నబోయిన ఉదయ్,సైదా హుస్సేన్, పోలేపొంగు వెంకట్, షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# వీవీసీ సర్కిల్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30 :**



ఖమ్మం నగరంలోని వీవీసీ సర్కిల్ వద్ద వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు ట్రాఫిక్ ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఖమ్మం సిటీ వైపు నుంచి వచ్చే వాహనాలు, బైపాస్ వైపు నుంచి వచ్చే వాహనాలు, అలాగే ఖమ్మం నగరంలోకి ప్రవేశించే వాహనాలు సర్కిల్ వద్ద క్రమబద్ధంగా రాకపోకలు సాగించేలా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, వాహనదారులకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ, రోడ్డు భద్రతకు సహకరించాలి

# సామాజిక వ్యవస్థలో అందరికీ అన్ని హక్కులు ఉండాలి

**మూఢ నమ్మకాల మీద నిర్మించిన కుల వ్యవస్థను కూలదొయ్యాలి**

**మాస్ లైన్ సభలో డా కే వి కృష్ణారావు**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30 :**




మానవులందరూ పుట్టుకతోనే అసమానులని భారతదేశ సమాజంలో కులాలుగా అంతరాలు ఉన్నాయని కులాన్ని బట్టే గౌరవాలు దక్కుతాయని. కులబేదాన్ని ప్రతి హిందువు పాటించాలని మతం నిర్దేశిస్తున్న ఈ సమయంలో ఈ వ్యవస్థపై పోరాడి మనుషులంతా ఒకటే కుల బేధాలు కల్పితాలు అనే చైతన్యం తీసుకొచ్చేందుకు అందరికీ అన్ని సమాన హక్కులు ఉండేందుకు పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు డాక్టర్ కె.వి కృష్ణారావు, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య లు అన్నారు. బుధవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన అనే అంశంపై జరిగిన సభలో వారు ముఖ్య అతిథిలు గా పాల్గొని ప్రసంగించారు. దోపిడీ పిడనలకు వ్యతిరేకంగా రాజ్యాధికారం కోసం ఈరోజు పేదలు సామాజిక న్యాయం కోసం దళితులు ఇంత ముందుకు వచ్చి ధైర్యంగా పోరాడుతున్నారంటే అందుకు కారకులు మార్క్స్ ఫూలే అంబేద్కర్ లేనని అన్నారు..కుల వ్యవస్థను ఏ మత నమ్మకాల మీద నిర్మించారు ఆ నమ్మకాలను కోలగొట్టితే తప్ప ఈ అంతరాలు పోవని వారి సందర్భంగా గుర్తు చేశారు. కుల వ్యవస్థ పై పెద్ద ఎత్తున ప్రజలు పోరాడాలని వారు పిలుపునిచ్చారు.కుల వ్యవస్థ నిర్మూలన స్త్రీ పురుష సమానత్వం సమాన హక్కులు మూఢవిశ్వాసాలు ఇవన్నీ పోయి మనిషి విశ్వనారుడుగా మారాలని పూలే కలగన్నారని నిమునకులాల కోసం స్త్రీల కోసం పాఠశాల నడపల్పి వారి కోసం తన సావిత్రిబాయి అని చదువు చెప్పి ఆమె టీచర్ గా తీర్చిదిద్దిన మహోన్నతురని వారు కొనియాడారు. కార్మికకర్షక హక్కులను కోసం, దళితులపై తరతరాలుగా సాగుతున్న బ్రాహ్మణీయ దోపిడీని ఎదిరిస్తూ నిలబడి ఫూలే జీవితం ప్రజలకు ఆదర్శమని వారు అన్నారు. అసమానతలు కుల వ్యవస్థ నిర్మూలన కోసం సమాజమంతా పోరాడాలి సందర్భంగా వారు పిలుపునిచ్చారు సభ అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య ఆవుల అశోక్ శిరోమణి ఝాన్సీ శోభ శ్రీను ఆజాద్ లక్ష్మణ్ తేజ దేవల చందు లెనిన్ సత్తార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




## కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తున్నాం

**కార్పొరేషన్ కార్యాలయంలో వైద్యశిబిరం విజయవంతం**

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



కార్మికుల ఆరోగ్య రక్షణకు మున్సిపల్ కార్పొరేషన్ అధిక ప్రాధాన్యతనిస్తుందని, నిరంతరం శ్రమిస్తూ పట్టణ ప్రజలకు సేవలందిస్తున్న సిబ్బంది శ్రేయస్సుకు అన్నివేళలా అండగా ఉంటామని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కార్పొరేషన్ పరిధిలోని శానిటరీ, వాటర్ సప్లై, విద్యుత్ సరఫరా, ఆఫీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్యం కోసం రేయింబవళ్లు కష్టపడే పారిశుద్ధ్య, నీటి సరఫరా విభాగాల కార్మికులు తమ సొంత ఆరోగ్యం పట్ల కూడా తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సమయంలో తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్మికుల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కార్పొరేషన్ యంత్రాంగం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యంగా ఉండేందుకు ఇలాంటి వైద్య శిబిరాలను కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది శిబిరంలో పాల్గొని సుమారు 300 మంది కార్మికులకు రక్తపోటు, మధుమేహం తదితర జనరల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సుజాత, కార్పొరేషన్, జీజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల నుంచి రాష్ట్ర ఛాంపియన్లు

**భద్రాద్రి అథ్లెట్లకు ఓవరాల్ టైటిల్.. 27 పతకాలతో సత్తా**

**అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



వసతుల కొరతను అధిగమించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. హన్మకొండ జేఎన్ స్టేడియంలో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో జిల్లా క్రీడాకారులు 111 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. వివిధ విభాగాల్లో జిల్లా అథ్లెట్లు 12 బంగారు, 9 వెండి, 6 కాంస్య పతకాలు సాధించి మొత్తం 27 పతకాలతో సత్తా చాటారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషంగా నిలిచింది. విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. కనీస వసతులు, సదుపాయాలు అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ క్రీడల్లో రాణించి జిల్లా పేరును నిలబెట్టడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు చదువుపైనా సమానంగా దృష్టి పెట్టాలని సూచించారు ఎస్పీ.. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్లు అభినందించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 26 పతకాలు సాధించి 111 పాయింట్లతో ఓరల్ ఛాంపియన్ షిప్ గెలుపొంది రాష్ట్ర ఛాంపియన్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిలిచింది. ఈ సందర్భంగా విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా కలిసి వారితో కొంచెంసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలలో మంచి భవిష్యత్ ఉందని ముఖ్యంగా అథ్లెటిక్స్ లో రాణించడం ద్వారా పోలీస్,ఆర్మీ, రైల్వే తదితర క్రీడాకోటలలో మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఇంతే కాకుండా చదువులో కూడా మెరుగుగా ఉండడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని,అథెటిక్స్ ద్వారా ఏకగ్రత, పట్టుదల,నిరంతర శ్రమ ద్వారా మంచి నైపుణ్యం గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ రాష్ట్ర ఛాంపియన్ లను ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత చెడు అలవాట్లకు దూరంగా అథ్లెటిక్స్ వైపు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహీధర్, అథ్లెటిక్స్ కోచ్ లు పి నాగేందర్, జే గిరి ప్రసాద్,డి.మల్లికార్జున్ లను శాలువతో ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో జాప్యం వద్దు.. గడువులోగా పూర్తి చేయాలి

**చుంచుపల్లి తండా పాఠశాలలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ**

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలంలో భూ రీ సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో పర్యటించిన ఆయన చుంచుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పరిధిలోని 2,027 ఎకరాల 30 గుంటల భూమికి సంబంధించి ప్రభుత్వ, వ్యవసాయ భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించి, రికార్డులను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం చుంచుపల్లి తండా ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. మేధో వైకల్యం కలిగిన విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేని పరిస్థితుల్లో ఇంటి వద్దే విద్యాబోధన అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. తహసీల్దార్ నాగరాజు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొండా జంపన్న

**నియమించిన రాష్ట్ర అధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



పాల్వంచలోని ఇంజనీరింగ్ హాల్ నందు స్వేరోస్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వేరోస్ నెట్వర్క్ బలోపేతం చేయటం కోసం, పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, ఎన్నిక కాబడ్డ నూతన కమిటీ కూడా పని విధానాన్ని మెరుగుపరుచుకుంటూ స్వేరో పునర్నిర్మాణం చేస్తూ వ్యవస్థలో జరుగుతున్నటువంటి లోటుపాట్లను ప్రశ్నిస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షులు చిలకపత్తిని వీరయ్య అన్నారు. అనంతరం ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీ వారికి స్వేరో సుప్రీం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు. అలాగే మా వంతుగా ఏజెన్సీ ప్రాంతంలో స్వేరోస్ నెట్ వర్క్ ఆశయాలను సిద్ధాంతాలను, ప్రచారం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలను చదువు వైపు మళ్లిస్తూ వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీస్తూ వాళ్లకి తోడునీడగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

## రజనీకుమారి వర్ధంతి సందర్భంగా అన్నదానం

రుద్రంపూర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

వట్టి కొండ రజనీకుమారి గారి నాలుగో వర్ధంతి సందర్భంగా నూటికుర్తి నవీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతంపూర్ ఉప సర్పంచ్ గంగారం, రుద్రంపూర్ ఉప సర్పంచ్ తోట సంతోష్ కుమార్, సీపీఐ నాయకులు పాల్గొని రజనీకుమారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# పత్తి అమ్మకాల్లో రైతులు అప్రమత్తం!

**తేమ 12 శాతానికి మించితే కొనుగోళ్లు లేవు..**

**నాణ్యతపైనే మద్దతు ధర**

**ఇంటి నుంచే వివరాలు తెలుసుకునేలా వాట్సాప్ బాట్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

పత్తి అమ్మకాలకు సీజన్ ప్రారంభం కానుండటంతో రైతులు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మార్కెటింగ్ శాఖ సూచించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పత్తి కొనుగోళ్లకు ఆరు సీసీఐ కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు.. పత్తిలో తేమ శాతం, నాణ్యత నిబంధనలను రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8,667 కాగా, ఈ ధర పొందాలంటే పత్తిలో తేమ 8 నుంచి 12 శాతం మధ్య ఉండాలి. 12 శాతానికి మించిన తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో పత్తిని పూర్తిగా ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2026-27 పత్తి సీజన్‌కు సంబంధించి రైతులకు కనీస మద్దతు ధర అందేలా జిల్లా యంత్రాంగం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కాటన్ ప్రొక్యూర్‌మెంట్ సమావేశంలో కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.



**నీళ్లు చల్లితే నష్టమే!**

పత్తిపై నీళ్లు చల్లి బరువు పెంచి మార్కెట్‌కు తీసుకురావద్దని అధికారులు హెచ్చరించారు. అధిక తేమ కారణంగా పత్తి రంగు మారడంతో పాటు పోగులు, గింజల నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. మంచి పత్తి, నాణ్యత తక్కువగా ఉన్న పత్తిని వేర్వేరుగా తీసుకురావాలని సూచించారు. రైతులు ఒకేసారి పెద్ద మొత్తంలో పత్తిని తీసుకురాకుండా దశలవారీగా సమీప కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే వేచి ఉండే సమయం తగ్గడంతో పాటు విక్రయ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని పేర్కొన్నారు.

**ఇక ఇంటి నుంచే సమాచారం**

కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితులు, తమ పత్తి విక్రయానికి సంబంధించిన వివరాల కోసం రైతులు ఇక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మార్కెటింగ్ శాఖ 8897281111 నంబర్‌లో వాట్సాప్ బాట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. స్లాట్ బుకింగ్, సాగు విస్తీర్ణం, అర్హత, టీకపట్టి, సీసీఐ కేంద్రంలో వేచి ఉండే సమయం, కొనుగోలు వివరాలను ఈ సేవ ద్వారా తెలుసుకోవచ్చు. కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం, బూర్గంపాడు మార్కెట్ పరిధిలోని ఆరు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. సమావేశంలో లీగల్ మెట్రాలజీ, ఫైర్, ఆర్టీఏ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్ యజమానులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# పబ్లిసిటీ కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకోం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30: మణుగూరు మండలం సమితి సింగారంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని దొంగ నిరసనలు కార్యక్రమాలు చేపడుతున్నారని,పబ్లిసిటీ కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తే మాస్తూ ఊరుకోమని సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం వారు మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 10 ఏళ్ల బీ ఆర్ఎస్ పాలనలో పంచాయతీని పట్టించుకోకుండా ప్రజలను దోచుకున్న నాయకులు, ఇప్పుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో గత 10 నెలల్లో జరిగిన అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావలసిందిగా సవాల్ విసిరారు. సమితి సింగారంలో రూ.70 లక్షలతో కోడిపుంజుల వాగు పూడికతీత, ప్రజల సౌకర్యార్థం సంత ఏర్పాటు, రూ.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైన్లు, విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు 3 ట్రాక్టర్లతో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు మాదాడి రాజేష్, కోలిపిన్ని మానస, షేక్ రహీమ్ పాషా, ఊకే కృష్ణవేణి, బిరుదు రాజు శ్రీదేవి, బానోత్ గణేష్ పాల్గొన్నారు.

## అదనపు బస్సులు నడపాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబరు30:



మణుగూరు నుండి హైదరాబాద్‌కు గతంలో మాదిరిగా ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని, కొత్తగూడెంకు అదనపు సర్వీసులు పెంచాలని కోరుతూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మణుగూరు పట్టణ, మండల కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు మాట్లాడుతూ.. మణుగూరు నుండి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో సూపర్ లగ్జరీలు నడపడం వల్ల ఉచిత ప్రయాణ సౌకర్యం లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఖమ్మం నుండి రాత్రి 9 గంటల తర్వాత మణుగూరుకు మరో బస్సు సర్వీస్ వేయాలని, గుండాలకు సాయంత్రం ట్రిప్ నడిపి రాత్రికి మణుగూరు చేరుకునేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్‌కే సర్వర్, మంగి వీరయ్య, కొత్తపల్లి సీతారాములు, ఉమర్, రాములు, ప్రసాద్, రంజిత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య-సేతుపై గృహ వినియోగదారులకు అవగాహన

పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 30.

భద్రాచలం డివిజన్ పరిధిలో గల గృహ విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్,ప్రభుత్వ సబ్సిడీ,బ్యాంకు రుణ సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు సూర్య-సేతు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ కె జీవన్ కుమార్ తెలిపారు.పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజ్లీ యోజన కింద అర్హులైన వినియోగదారులకు 1కిలోవాట్‌కు 30 వేల రూపాయల వరకు,2కిలోవాట్లకు 60 వేల రూపాయలు వరకు,3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్టంగా 78 వేల రూపాయలు వరకు సబ్సిడీ అందనున్నట్లు అన్నారు.భద్రాచలం డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1,2 తేదీల్లో,మణుగూరు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో 3వ తేదీన 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నారు. సోలార్ వెండర్లు,బ్యాంకు లీడ్ మేనేజర్లు పాల్గొని వినియోగదారులకు వివరాలు అందించను న్నారు.అర్హులకు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం సైతం ఉంటుందని అధికారులు తెలిపారు. సబ్సిడీ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన వినియోగదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుందని,సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం వలన గృహ విద్యుత్ వినియోగ దారులు తమ విద్యుత్ బిల్లును తగ్గించుకోవడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని,సోలార్ పథకం వివరాలను తెలుసుకుని,స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజనీర్ కె జీవన్ కుమార్ కోరారు.మరిన్ని వివరాలకు TGNPDCL హెల్ప్‌లైన్ 1912 TGREDCO హెల్ప్‌డెస్క్ 6304903919 సంప్రదించాలని అయన కోరారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్30: మణుగూరు పోలీస్ స్టేషన్‌ను సిక్స్ బెటాలియన్ డిఐజి మురళీకృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు డీఎస్పీ రవీంద్రారెడ్డి, సిఐ పాటి నాగబాబు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లో సిక్స్ బెటాలియన్ సిబ్బంది వసతి సౌకర్యాలు, యోగక్షేమాలను డిఐజి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి వివరాలను సేకరించారు. అనవసరమైన, ఇబ్బందులు తెచ్చిపెట్టే విషయాల్లో తల దూర్చకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన సూచించారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మురికికూపంగా ఊరిని మార్చేశారు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్30:



మణుగూరు మండలంలోని సమితి సింగారంను మురికి కూపంగా మార్చారని చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయిన పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బుధవారం సమితి సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు మాట్లాడుతూ.. మణుగూరు మేజర్ పంచాయతీలో భాగమైన సమితి సింగారంలో నెలలు గడుస్తున్నా చెత్తను ఎత్తే నాథుడే కరువయ్యారని, ఊరిని మురికికూపంగా మార్చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలకవర్గం పారిశుధ్యంపై తీవ్ర నిర్లక్ష ్యం వహిస్తోందని విమర్శించారు. సమితి సింగారం సమస్యలపై పంచాయతీ యంత్రాంగం త్వరితగతిన స్పందించకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత మేరకు రైతులకు కొత్త రుణాలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:

మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే వర్షాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కొత్తగా రుణాల పంపిణీకి బడ్జెట్ అవసరం ఉన్నందున, ఖమ్మం డీసీసీబీ సీఈఓ అనుమతితో సాధ్యమైనంత మేరకు కొత్త రుణాలు అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ధాన్యం సేకరణ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన రుణాలను రైతుల నుంచి సకాలంలో వసూలు చేయాలని సూచించారు. ఆయా పరిధిలోని సొసైటీ డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రుణాల త్వరగా వసూలయ్యేలా చూడాలన్నారు. ఈ ఏడాది సమితి సింగారం, మణుగూరు, చిన్నరాయిగూడెం, తిర్లాపురం, రామానుజవరం, గొల్లకొత్తూరు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం అదనంగా కొనుగోలు కేంద్రాలు అవసరమైతే జిల్లా సహకార అధికారి అనుమతితో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు పిన్నమనేని మాధవి, గుండగాని నాగేశ్వరరావు, పప్పుల ప్రసాద్, గుమ్మల రాంబాబు, కురం సతీష్, దాచేపల్లి శంకర్, సీఈఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మల చెరువు ఆయకట్టుకు గోదావరి జలాలు మారెళ్లపాడు లిఫ్ట్ ద్వారా నీటి తరలింపు

అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 30:



మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను తుమ్మల చెరువు ఆయకట్టుకు తరలించి, అక్కడి నుంచి తూముల ద్వారా పంట పొలాలకు సాగునీటిని విడుదల చేశారు.బుధవారం తుమ్మల చెరువు వద్ద నిర్వహించిన నీటి విడుదల కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా తూముల లాకులు తెరిచి గోదావరి జలాలను ఆయకట్టు పంట పొలాలకు విడుదల చేశారు.మారెళ్లపాడు లిఫ్ట్ ద్వారా గోదావరి నీటిని తుమ్మల చెరువులోకి ఎత్తిపోస్తున్న ప్రక్రియను, అనంతరం తూముల ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు నీరు చేరుతున్న తీరును ఎమ్మెల్యే పరిశీలించారు.గోదావరి జలాలు తుమ్మల చెరువు ఆయకట్టుకు చేరడంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.నీటి లభ్యతతో పంటల సాగుకు మరింత భరోసా కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష ్యంగా నీటి విడుదల ప్రక్రియను పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు.ఆయకట్టు పరిధిలోని ప్రతి పంట పొలానికి నీరు సక్రమంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తూముల ద్వారా నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించి,ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.నీటి విడుదల సమయంలో కాలువలు, తూములు,షట్టర్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని సూచించారు.మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలు తుమ్మల చెరువు ఆయకట్టుకు చేరడం, అనంతరం తూముల లాకులు తెరిచి పంట పొలాలకు నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,మండల అధ్యక్షులు,జిల్లా ముఖ్య నాయకులు,సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,మహిళా నాయకులు,రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు చేయూత అభినందనీయం




మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 30: మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,000 మంది పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, అంగన్వాడీ పిల్లలకు పలకలను పంపిణీ చేశారు. మణుగూరు మండల ఎంఈఓ జి. స్వర్ణజ్యోతి చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో బాగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. పేద విద్యార్థులకు ప్రతి ఏటా చేయూతనందిస్తున్న సొసైటీ సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శామ్యూల్, అశోక్, మురళీరెడ్డి, సురేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు




# పూసపల్లి ఓసీతో ఇల్లందు ఏరియా అభివృద్ధికి కొత్త ఊపిరి

**నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉద్యోగాలు వెంటనే అమలు చేయాలి**

**స్థానిక నిరుద్యోగులకు ఔట్‌సోర్సింగ్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి: ఏఐటీయూసీ**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. జేకే ఓసీపీ రక్షణ అధికారి ఏజీ శివప్రసాద్ వెంట ఉండి ప్రాజెక్టు పనుల పురోగతిని వారికి వివరించారు. నూతన ఓసీపీలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సబ్‌స్టేషన్ ప్రాంతం, క్రషర్ల నిర్మాణ ప్రదేశం, ఓబీ పనులు ప్రారంభించనున్న ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ పూసపల్లి నూతన ఓసీపీతో ఇల్లందు ఏరియా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన గ్రామాల ప్రజలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉద్యోగాలను వెంటనే



అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. అలాగే ప్రాజెక్టు పరిధిలోని స్థానిక నిరుద్యోగ యువతకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. పూసపల్లి ఓసీపీని సకాలంలో ప్రారంభించి ఇల్లందు ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని, కార్మికుల సంక్షేమమే గుర్తింపు సంఘం ప్రధాన ధ్యేయమని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సీపీఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు వి.జయరాజ్, దాట్ల వెంకటేశ్వర్లు, తిలక్‌నగర్ ఉపసర్పంచ్ షేక్ ఖాసీం, బాపపాక రవి, ఇబ్రహీం, సైదారెడ్డి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## జీవో 6 అమలు చేయాలని టీయూసీఐ ధర్నా

**స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి కనీస వేతనాలు అమలు చేయాలి**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల జీవో 6ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు అసిస్టెంట్ లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఎల్ఓ శాస్త్రికి ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి బానోతు రామ్‌సింగ్, ఏరియా అధ్యక్షుడు పాయం వెంకన్న, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో 6ను తక్షణమే అమలు చేయడంతో పాటు ఉల్లంఘనలను అరికట్టేందుకు లేబర్ శాఖ ప్రత్యేక స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, రైస్‌మిల్లులు, హోటళ్లు, పెట్రోల్ బంకులు, విద్యాసంస్థలు, భద్రతా సేవలు, నిర్మాణ రంగం తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాలో వేముల గురునాథం, శేషయ్య, మోటం సంపత్, దుర్గా మహేష్, కుమార్, బి.వెంకన్న, గుగులోతు మదార్, రైస్‌మిల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలు పరిష్కరించాలి

**మంచినీరు, పారిశుద్ధం, కోతులు, కుక్కలు, వీధిలైట్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి**

**కౌన్సిలర్ దండు సారయ్య**

ఇల్లందు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: ఇల్లందు పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న మంచినీటి సరఫరా, పారిశుద్ధం, కోతులు, వీధి కుక్కలు, సెంట్రల్ లైటింగ్, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో పైపులైన్ లీకేజీలు, మోటార్లు, సరఫరా వ్యవస్థలోని సాంకేతిక లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు



చేపట్టాలని కోరారు. నీటి సరఫరా సమయాలను క్రమబద్ధీకరించాలని సూచించారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెత్తను సకాలంలో తొలగించడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

**కోతులు, వీధి కుక్కల బెడద**

పలు ప్రాంతాల్లో కోతులు ఇళ్లలోకి ప్రవేశిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, వీధి కుక్కల బెడద కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**సెంట్రల్, వీధిలైట్లకు మరమ్మతులు**

ఇల్లందు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌లో కొన్ని లైట్లు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో చీకటి నెలకొంటోందని తెలిపారు. అలాగే పలు వార్డుల్లో వీధిలైట్లు పనిచేయక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పనిచేయని లైట్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రాథమిక సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత సిబ్బందితో తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టణ సమస్యలపై గళ మెత్తిన కౌన్సిలర్ కిరణ్

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్ పలు ప్రజా సమస్యలపై గళ మెత్తారు. మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేస్తున్న నలుగురు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వల్ల వారికి ఇందిరమ్మ ఇళ్లు రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఎల్3 నుండి ఎల్1 కు మార్చి ఇందిరమ్మ ఇళ్ల వచ్చే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా 18, 19, 20, 21, 22, 23, 24 వార్డులలో చాలా చోట్ల మిషన్ భగీరథ పైపులు లేవని, వెంటనే దానికి సంబంధించిన పైప్ లైన్ టెండర్ ను పిలిచి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రానున్న బతుకమ్మ పండుగ నేపథ్యంలో నూతనంగా వేసిన స్తంభాలకు దీపాలు లేవని, వెంటనే లైట్లు ఏర్పాటు చేసి పండుగ నాటికి పూర్తి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు 35 సంవత్సరాలు గా మున్సిపల్ జవాన్ గా విధులు నిర్వహించిన అంజత్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ రాజు, కమిషనర్ సందీప్, శేరిలింగంపల్లి ఆర్వో అంజన్ కుమార్, డి ఈ నవీన్, మేనేజర్ ఇందూరు శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఉద్యోగులకు అంజద్ ఆదర్శప్రాయుడు

**మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు**

**పదవి విరమణ పొందిన అంజద్ కు ఘనంగా వీడ్కోలు**

ఇల్లందు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మూడు దశాబ్దాల పాటు ఇల్లందు మున్సిపల్ ఉద్యోగిగా బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి మునిసిపాలిటీకి పట్టణ ప్రజలకు సేవలు అందించిన అంజాద్ ఆదర్శప్రాయుడని ఇల్లందు మునిసిపాలిటీ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. సమయపాలన క్రమశిక్షణ బాధ్యతతో అంజాద్ విధుల నిర్వహణ మున్సిపల్ ఉద్యోగులకు ఆదర్శప్రాయం అన్నారు. పట్టణ పరిశుభ్రతకు ఆయన చేసిన సేవలు గొప్పవని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## పైపులైన్ పనులు పూర్తయ్యాయి

**రోడ్లకు మరమ్మతులు మరిచారు!**

**గుంతలమయంగా రుద్రంపూర్, గౌతంపూర్ కార్మికవాడల రహదారులు**

రుద్రంపూర్, ప్రభాతవార్త:



రుద్రంపూర్, గౌతంపూర్ కార్మికవాడల్లో పైపులైన్ పనుల కోసం తవ్విన రహదారులకు మరమ్మతులు చేపట్టకపో వడంతో రోడ్లు గుంతలమయంగా మారాయి. పైపులైన్ పనులు పూర్తయినప్పటికీ రోడ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రహదారులపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరుతోంది. దీంతో గుంతలు కనిపించక వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం ఏరియా జీఎం రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాల్లో పర్యటించి అధ్వానంగా ఉన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, స్థానికులు రోడ్ల దుస్థితిని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జీఎం రహదారి నిర్మాణ, మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మండలంలో రూ. 6.5 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ మౌలిక వసతులు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): అశ్వారావుపేట మండల పరిధిలో రూ. 6.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ కావాడిగుండ్ల, 33/11 కేవీ తిరుమలకుంట విద్యుత్ ఉపకేంద్రాలను టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. మోహన్ రావు బుధవారం ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన ఈ విద్యుత్ ఉపకేంద్రాలను టెక్నికల్‌గా ఛార్జ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా, అశ్వారావుపేట 220/132/33 కేవీ విద్యుత్ కేంద్రం నుంచి 33/11 కేవీ గంగారం విద్యుత్ ఉపకేంద్రం వరకు సుమారు 5.4 కి.మీ పొడవున నూతనంగా నిర్మించిన 33 కేవీ విద్యుత్ లైన్‌ను కూడా టెక్నికల్‌గా ఛార్జ్ చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నూతన విద్యుత్



ఉపకేంద్రాలు మరియు 33 కేవీ లైన్ అందుబాటులోకి రావడంతో అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం సెక్షన్ పరిధిలోని గ్రామాలు, ముఖ్యంగా గిరిజన గ్రామాలకు, అలాగే రైతులకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించి, నాణ్యమైన, స్థిరమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ మౌలిక వసతులు ఎంతగానో దోహదపడనున్నాయి. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో గృహ అవసరాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో రైతులకు ప్రయోజనం చేకూరనుంది. నూతన ఉపకేంద్రాల ఏర్పాటుతో విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, భవిష్యత్తులో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కూడా వీలు కలుగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్, డీఈ బి. వెంకటేశ్వర్లు, డీఈ (ఆపరేషన్) భద్రు పవర్, ఏడీఈలు బి. వెంకటరత్నం, బి. రాంబాబు, మానస, ఏఈలు కే. వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నరసింహారావు, మేఘన తదితరులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




## పార్కెలగండిలో నూతన సబ్ స్టేషన్ ప్రారంభం

దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడంలో భాగంగా మండలంలోని పార్కల గండి గ్రామంలో రూ.1.5 కోటి విలువ గల నూతన సబ్ స్టేషన్‌ను బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ ఎన్ పీడీసీఎల్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి మోహన్ రావు పాల్గొనగా ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. దీంతో దమ్మపేట మండలంలోని పార్కెలగండి, పట్వారి గూడెం రైతులు వినియోగదారులకి విద్యుత్ సరఫరా మెరుగు పడుతుంది. ఎసఇ మహేందర్, డిఇలు భద్రు పవర్, వెంకటేశ్వర్లు, ఏ డి ఇ లు, ఏ ఇ లు, ఆపరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యే సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛతా కార్యక్రమాలతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సిబ్బందికి అవసరమైన వైద్య సలహాలు, ఆరోగ్య పరిరక్షణ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య, ఆకుల కుమారి, క్రాంతి కుమార్, ఎఎనఎంలు కుమారి, వెంకటలక్ష్మి ..., ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు దమ్మపేట ప్రెసిడెంట్‌గా పిఎసఎస్‌వి ప్రసాద్ ఎన్నిక

దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



పిఆర్‌టియు దమ్మపేట ప్రెసిడెంట్ గా పిఎసఎస్‌వి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని మల్కారం జడ్పీహెచఎస్ పాఠశాలలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షునిగా ప్రసాద్‌తో పాటు, మండల ప్రధాన కార్యదర్శిగా ఏ వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులుగా నాగాచారి, ఉపాధ్యక్షులుగా బేతి రామకృష, శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రమణాచారి, శ్యామలాదేవి, ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో కలుపు మొక్కల తొలగింపునకు చర్యలు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త :

గురుకుల సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కల నివారణకు కలుపు మందు పిచికారి చేయించారు. విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై సిబ్బంది, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలపల్లి సర్పంచ్ గుజ్జల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు అంకంపాలెం విద్యార్థిని

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త :



అంకంపాలెం ఆశ్రమ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కుంజా త్రిలోచన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలబాలికల రెజ్లింగ్ ఎంపిక పోటీల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన పోటీల్లో త్రిలోచన ప్రతిభ కనబరిచింది. అండర్17 బాలికల విభాగంలో 46 కిలోల వెయిట్ కేటగిరీలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శారద, డిప్యూటీ వార్డెన్ నాగమణి, పీఈడీ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థిని త్రిలోచన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ... ంచారు. ఆమెను ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసు కుటుంబాలకు శాఖ అండ

### మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేసిన ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):

విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది కుటుంబాలకు శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన హరి గోపాల్ కుటుంబానికి బుధవారం ఎస్పీ కార్యాలయంలో రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు రూ.1,00,000 విలువైన చెక్కును హరి గోపాల్ కుటుంబ సభ్యులకు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్ రాజు మాట్లాడుతూ విధుల్లో నిరంతరం నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వపరంగా కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.



## ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల నూతన కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షునిగా కోర్స వీరరాజు నియామకం

దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



దమ్మపేట మండలం ఆదివాసి సంక్షేమ పరిషత్ నూతన మండల కమిటీ ఎన్నిక రాష్ట్ర కోశాధికారి కోర్సా వెంకటేష్ దొర ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడుగా కోర్సా వీరరాజు, ప్రధాన కార్యదర్శిగా పెనుబల్లి రమేష్, కోశాధికారిగా చాప నాగరాజు, ప్రచార కార్యదర్శిగా గుండి నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా ఊకే రాంబాబు, కల్లూరి రాజేష్, మహిళా కార్యదర్శులుగా తాటి రాధ, కుంజా ప్రేమ కుమారిలతో పాటు 16 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కోర్సా వీరరాజు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాలు జీవోలు రక్షి ... ంచడం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేస్తామని, ఆదివాసి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా హక్కుల రక్షణ కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సీనియర్ నాయకులు కురసం చిన్నరాజు, తాటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్‌ను పోలీస్‌లు సిఐఐఆర్ నెంబర్ ద్వారా గుర్తించి సదరు వ్యక్తికి అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన భూక్యా సామేలు ఈనెల 23న పోగొట్టుకున్నాడు. వెంటనే అతను పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం అందజేశారు.

# సత్తుపల్లి ఖమ్మం రూట్ లో ఎక్స్ప్రెస్ చార్జీతో డీలక్స్ బస్సులలో ప్రయాణం

**ఖమ్మం కు ప్రతి 10 నిమిషములకు ఒక బస్సు**

**ఆర్టీసీ డీఎం లక్ష్మీనారాయణ**

సత్తుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లిఆర్టీసీ డిపో సత్తుపల్లి టు ఖమ్మం వెళ్లే ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది.సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్ చార్జీతో డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ మ్నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుండి సత్తుపల్లి ఖమ్మం రూట్ లో తిరిగే డీలక్స్ బస్సులలో ఎక్స్ప్రెస్ చార్జి చెల్లించి ప్రయాణికులు ప్రయాణించవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రతి ఎనిమిది నిమిషములకు ఒక బస్సు తిరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి ఖమ్మం మొత్తం 99 ట్రిప్పులు బస్సులు తిరుగుతున్నాయని ప్రయాణికులు సదవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలి అన్నారు. ఇప్పటివరకు డీలక్స్ బస్సులకు సత్తుపల్లి ఖమ్మం చార్జి 130 రూపాయలు ఉండగా బుధవారం నుండి డీలక్స్ బస్సులలో 120 రూపాయలు చార్జీ నిర్ణయించినట్లు ఆయన వివరించారు. సత్తుపల్లి ఖమ్మం రూట్ లో మొత్తం పది డీలక్స్ లు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.సత్తుపల్లి విజయవాడ ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి అశ్వారావుపేట కు ఇప్పటివరకు తిరుగుతున్న సర్వీసులతోపాటు అదనంగా ఆరు ట్రిప్పులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. సత్తుపల్లి అంకంపాలెం సాయంత్రం 6 గంటలకు విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఒక



ట్రిప్పు అదనంగా నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వివరించారు. సత్తుపల్లి నుండి ఏలూరు రెండు సర్వీసులు అదనంగా నడుపుకున్నట్లు డిపో మేనేజర్ లక్ష్మీ మ్నారాయణ తెలిపారు. సత్తుపల్లి, అంకంపాలెం ములకలపల్లి, పొగళ్లపల్లి ,బూర్గంపాడు మీదుగా భద్రాచలానికి నూతనంగా ఒక పల్లె వెలుగుబస్సు నడుపుతున్నామని అన్నారు. సత్తుపల్లి నుండి లంకపల్లి, నీలాద్రి మీదుగా కొత్తగూడెం కు నూతన సర్వీస్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ మ్నారాయణ తోపాటు అసిస్టెంట్ మేనేజర్ జి రజిత పాల్గొన్నారు.




## వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి

**బి కే యం యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు**

సత్తుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాత వార్త



దేశంలో వామపక్ష పార్టీల సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తో కోట్లాదిమంది వ్యవసాయ కూలీలు పేదలు ఆధారపడి జీవిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దుచేసి పేదల పొట్టలు కొట్టేందుకు బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలను ఉపాధి కూలీలను ఐక్యం చేసి ఉపాధి హామీ పథకం రక్షి ంచేందుకు బికేఎంయు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 20వ తేదీ సత్తుపల్లి నియోజకవర్గం సదస్సు జరుగుతుందని ఈ సదస్సు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ కోరారు. సత్తుపల్లి మండల కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కొత్త చట్టం తెచ్చి ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి ఉపాధి హామీ లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలనిరెండు వందల రోజులు పనులు కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షి ంచేందుకు పేదలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# జె వి ఆర్ ఓసి ఎలక్ట్రీషన్ వేణు సుధాకర్ రెడ్డి ని సన్మానిచ్చిన ఐఎన్‌టియూసి బృందం

సత్తుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న వేణు సుధాకర్ రెడ్డి బుధవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా జె వి ఆర్ ఓసి పిట్ సెక్రటరీసీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వారి బృందం ఘనంగా సన్మానించారు.బద్రి పిల్లర్ గా కంపెనీలో అపాయింట్ 27 సంవత్సరాలు సుదీర్ఘకాలంలో ఎలక్ట్రిషన్ గా పదోన్నతి పొంది పదవి విరమణ పొందుతున్న వేణు సుధాకర్ రెడ్డి ని శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు కంపెనీలో చేసిన క్రమశిక్షణ నిబద్ధత గా పనిచేశారని వారి పూర్తి సర్వీసులో ఎటువంటి రీమార్క్స్ లేవని వారికి ఉత్తమ అవార్డు వచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి యొక్క పిల్లలు కూడా మంచి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారని. వారు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారి యొక్క శేష జీవితం సంతోషంగా




ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అప్సర్ పాషా, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జగదీష్ మరాటి, ఐవి రెడ్డి, రాంచందర్,కిషన్ రావు,చంద్రశేఖర్,షరీఫ్,గౌస్,రాము,లింగమూర్తి, గాలి వెంకటేశ్వర్లు,జనగామ శ్రీను,రమేష్, అశోక్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

**సుధాకర్ రెడ్డి సన్మానించిన పిఓ**

జే వి ఆర్ ఓ సి లో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహించి బుధవారం రిటైర్డ్ అవుతున్న వేణు సుధాకర్ రెడ్డిని జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఇన్చార్జి పిఓ సునీల్ వర్మ, ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు లు పుష్పగుచ్చం అందించే ఘనంగా శాలువాలతో సన్మానించారు. రిటైర్డ్ అనంతరం సుధాకర్ రెడ్డి జీవితం ఆయురారోగ్యాల తో జీవించాలని వారు



ఆకాంక్షి ంచారు.

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానం**

జేవిఆర్ ఓసీ లో ఎలక్ట్రిషన్ వేణు సుధాకర్ రెడ్డి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం జెవిఆర్ఓసి నందు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ జి నరసింహారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షులు దారా భీమయ్య, టి ఉపేంద్ర చారి ,జి బాలసుబ్రమణ్యం, ఈ సుధాకర్, పి నరేందర్, వి వినయ్ కుమార్, శ్రావణ్, జోసెఫ్, మహేష్, తదితరులు పాల్గొని సుధాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## వివక్షకు గురైన వారు ఎవరైనా అధికార యంత్రాంగాన్ని సంప్రదించవచ్చు

పెనుబల్లి,సెప్టెంబర్30,ప్రభాతవా ర్త :

తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌర హక్కులు అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అడవి మల్లెల గ్రామపంచాయతీ కార్యాలయం నందు అవగాహన సదస్సును నిర్వహించారు. పెనుబల్లి తహసిల్దార్ వీరభద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వి.ఎం.బంజర్ ఎస్ ఐ షాకీర్ మాట్లాడుతూ పౌరులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను పొందాలంటే తమ యొక్క పిల్లలను బాధ్యతగా చదివించి ప్రయోజకులను చేయడం ద్వారానే పూర్తిస్థాయిలో హక్కులను పొందగలుగుతామని అన్నారు. సమాజంలో యువత అనేక రుగ్మతలకు గురై బలైపోతున్నారని యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడిచేలో తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పిల్లల చదువుల పట్ల బాధ్యతగా మెలగాలని హితవు పలికారు. తహసిల్దార్ వీరభద్ర నాయక్ మాట్లాడుతూ సమాజంలో వివక్షకు గురైన వారు ఎవరైనా మీకున్న హక్కుల ద్వారా తహసిల్దార్ కార్యాలయాన్ని గానీ,పోలీస్ శాఖను గాని సంప్రదించి న్యాయం పొందవచ్చునని, మీ పిల్లలను బాధ్యతగా ఉన్నత చదువులు చదివించి వారిని ప్రయోజకులను చేయడం ద్వారానే రాజ్యాంగం ద్వారా కల్పించబడిన మీ హక్కులను మీరు పూర్తి స్థాయిలో పొందగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారులు బజ్జూరు వెంకటేశ్వరావు తిరుపతమ్మ అడవి మల్లెల గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ తేళ్ళ ఆనందరావు,మాజీ సర్పంచ్ మందడపు. అశోక్ కుమార్,గ్రామస్తులు పులపాక. వెంకటేష్, చిల్లిముంత. కృష్ణ, జొన్నలగడ్డ. నాగేశ్వరరావు, పులపాక.రవి కంటెపూడి. రవీందర్ ,జొన్నలగడ్డ.సునీత,జొన్నలగడ్డ.నరసమ్మ, చిన్న నరసింహ,పెద్ద నరసింహ, జొన్నలగడ్డ.సత్యం కొంగల.మోహన్రావు కొంగల. కృష్ణ కొంగల. గోపి, కొంగల. వెంకటేశ్వరరావు, మోదుగు. రాములు, నాగేశ్వరరావు, జొన్నలగడ్డ. నాగరాజు జిపిఓ బేబీ,గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా" సర్ "రెండో దశపై సమీక్షా సమావేశం

**బి ఎల్ ఎ2ల బాధ్యతలు, సర్ ప్రక్రియ ప్రాధాన్యతపై బిజెపి నేత నంబూరి దిశానిర్దేశం**

సత్తుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రెండో దశకు సంబంధించి సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశం సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్ ఖమ్మం జిల్లా ఇంచార్జీ వీణ సేవాక్ సర్ రాష్ట్ర కమిటీ మెంబర్ మద్దినేని హరిబాబు ఖమ్మం జిల్లా సర్ కన్వీనర్ భూక్యా శామ్ సుందర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ సర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు.ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఉండేలా చూడటంతో పాటు, అర్హత లేని పేర్లు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి సంబంధించిన బహుళ ఎంట్రీలు వంటి అంశాలను గుర్తించి ఓటరు జాబితాను మరింత



పారదర్శకంగా, సమగ్రంగారూపొందించడంలో సర్ కీలకమైన ప్రక్రియ అని నంబూరి పేర్కొన్నారు.ప్రత్యేకంగా బూతు లెవల్ ఏజెంట్లు2లు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు లేదా అభ్యంతరాలను సంబంధిత ప్రక్రియ ద్వారా నమోదు చేసుకునేలా ప్రజలకు సహకరించాలని అన్నారు. సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయ ంతో పనిచేయాలని, ప్రతి బూత్‌లో ఓటరు జాబితా పరిశీలనకు ప్రాధాన్యత ఇవ్వాలని నంబూరి రామలింగేశ్వర రావు సూచించారు.ప్రతి అర్హుడికి ఓటు హక్కు పారదర్శకమైనసమగ్ర ఓటరు జాబితా అనే లక్ష ్యంతో సర్ రెండో దశను విజయవంతం చేయడానికి బీజేపీ కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని నంబూరు పిలుపునిచ్చారు. సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో సర్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి వీణ సేవక్, సర్ రాష్ట్ర కమిటీ మెంబర్ మద్దినేని హరిబాబు, ఖమ్మం జిల్లా సర్ కన్వీనర్ భూక్య శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేష్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ మిశ్రా సర్ బాల వన్ సురేందర్ రెడ్డీ, శివా సాయి, పట్టణ కార్యదర్శి మోనిక పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారంను తీసుకోవాలి

**ఐసీడీఎస్ సీడీపీవో యం.కవిత వెల్లడి**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం ను తీసుకోవాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీవో యం.కవిత వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు పోషక మాసోత్సవం ను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో తయారు చేసిన వివిధ వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీడీపీవో యం.కవితమాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. దీని వలన రక్తహీనత, పోషకాహార లోపం ను నివారించవచ్చునని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి చలపతిరావు, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వైద్యాధికారులు ఆర్.శ్రావణకుమార్, గీత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయా లు తదితరులు పాల్గొన్నారు.




## సర్ పై తప్పుడు ఆరోపణలు సరికాదు

**మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



సర్ పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఓటు దొంగతనంగా చిత్రీకరించటం ప్రజలను తప్పు దోవ పట్టించడమేనన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను గుర్తించడం మరణించిన వారి పేర్లు తొలగించడం అర్హత లేని నమోదులను పరిశీలించటం వంటి చర్యలు ఎన్నికల జాబితా ను సరి చేయట మేనన్నారు. చట్టబద్ధత అర్హత లేని వ్యక్తుల పేర్లు గుర్తించి తొలగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తుందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఓటరు జాబితా కచ్చితంగా ఉండాలని కోరడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అన్నారు. ఓటమికి కారణాలు విశ్లేషించకుండ ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థ పై ఆరోపణలు చేయటం సరికాదన్నారు కాంగ్రెస్ పార్టీ తమ వైఖరి మార్చుకుని ప్రజాస్వామ్యం సంస్థల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, నేలకొండపల్లి మండల బిజెపి కార్యదర్శులు మల్లబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్, తుపాకుల సంజన, సూరేపల్లి అనసూయమ్మ, ధరావత్ వీరు నాయక్, పిట్టల సూరిబాబు, మూడు రమేష్, ఏపూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు, శిశు పోషణకు అంగన్వాడీ కేంద్రాలే కీలకం



తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 30 తిరుమలాయపాలెం మండలంలో సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు జరుగుతున్న పోషణ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్ సావిత్రి, కేశవాపురం సర్పంచ్ ఈదుల మహేష్ అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన పోషణ్ మహోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కేంద్రాలు నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. గర్భధారణ సమయంలో తల్లులు తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు పోషణ్ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంచుతున్నామని సూపర్వైజర్ సావిత్రి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా.. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల, తల్లుల సంక్షేమానికి తోడ్పడే ముఖ్యమైన కేంద్రాలుగా పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ఇద్దరు బాలింతలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదుల మహేష్, ఉప సర్పంచ్, ఐయితనబోయిన వీరబాబు, అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, కేశవాపురం అంగన్వాడీ టీచర్ ఉప్పలమ్మ తో పాటు వివిధ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు కేతమ్మ, శ్రీశాంతి, పద్మ, ఉపేంద్రమ్మ గీత, కవిత, మాధురి, విజయరాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించాలి

**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

**సిపిఎం ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మ దహనం**



కూసుమంచి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త ) : ప్రధాన ఎన్నికల కమిషనర్( సిఈసి) జ్ఞానేశ్వర్ కుమార్ ను ఆ బాధ్యత నుండి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... బిజెపి కనుసైగల్లో దేశ ఎన్నికల కమిషనర్ పనిచేస్తున్నారని, మోడీ. అమిత్ షా ఏజెంట్గా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వ్యవహరిస్తున్నారని, దేశ ప్రజలను ఓటర్ల జాబితాలో చేర్చించాల్సిన ఎన్నికల కమిషనర్ అందుకు విరుద్ధంగా ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియకు పాల్పడ్డాడని ఆయన విమర్శించారు. ఓటర్ల పేర్లు తొలగింపునకు బాధ్యత వహిస్తున్న జ్ఞానేశ్వర్ కుమార్ ను ఆ బాధ్యత నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పై ప్రజల్లో విశ్వాసాన్ని కాపాడా ల్సిన ఎన్నికల కమిషనర్ పారదర్శ కంగా, నిష్పక్షపా తంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల జాబితాను సవరణ పేరుతో అర్హులైన ఓటర్లను ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా మినహాయించబడిన వారందరినీ చేర్చాలని ఎన్నికల కమిషనర్ల నియామకంపై 2023 చట్టాన్ని రద్దుచేసి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని డిమాండ్ చేశారు. అనంతరం పద్మా రెడ్డి భవనం నుండి మండల సెంటర్ వరకు కేంద్రం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో ప్రధాని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ జిట్టి బొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, డివిజన్ కమిటీ సభ్యులు, యడవల్లి రమణారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర బాబు, గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, వెంకటయ్య, జవాజి శీను, చిత్తూరు వెంకన్న ,ఎస్ కే బాబు, పడిశాల శేషయ్య వివిధ గ్రామాలకు చెందిన శాఖ కార్యదర్శి, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## పండుగలా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక

కూసుమంచి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త ) : కూసుమంచి మండల వ్యాప్తంగా ముమ్మరంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తూ పనులను గుర్తిస్తున్నట్లు సర్పంచ్ భూక్యా శిరీష, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీను, మండల ఉపాధి అధికారులు తెలిపారు. బుధవారం వి బి జి రామ్ జి పథకం అమలులో భాగంగా రాజుపేట బజార్, పంచాయతీలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో సామాజిక పటం, సహజ వనరుల పటం ప్రజల భాగస్వామ్యంతో గీయించి పనులను గుర్తించడం జరిగినట్లు టీ ఏ భవాని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న వి బి జి రామ్ జి పథకం ప్రతి గ్రామంలో విజయవంతంగా అమలయ్యే విధంగా కిందిస్థాయి నుంచి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమం అమలులో సర్పంచ్, పాలకవర్గం, అధికారులు కీలక పాత్ర వహించాలని తెలిపారు. అందరి సహకారంతోనే పథకం విజయవంతం అవుతుందని అన్నారు. సర్పంచ్ భూక్యా శిరీష , ఉపసర్పంచ్ జవ్వాజి మోనిక, పాలకవర్గం సభ్యులు, టీ ఏ భవాని, గ్రామ కార్యదర్శి కోట శ్రీను, పాల్గొన్నారు.

## బీరోలు గ్రామంలో మంచినీటి ట్యాంక్ పనులకు ఘనంగా భూమి పూజ.

తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 30 తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామం లోని ప్రజలకు మంచినీటి సమస్య ఉన్నందున ఆగ్రామ సర్పంచ్ గుమ్మడి దేవబిక్షం మంచినీటి సమస్యను రెవెన్యూ,, గృహనిర్మాణ సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకవెళ్లగా విషయం తెలుసుకొన్న మంత్రి తక్షణమే స్పందించి తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ముందస్తు చర్యగా నూతన ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని, మంచినీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని 90,000 లీటర్ల భారీ సామర్థ్యంగల నూతన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు సర్పంచ్ గుమ్మడి దేవబిక్షం ఉప సర్పంచ్ పులుగుజ్జు మంగమ్మ , రైతు నాయకులు అరుణా రెడ్డి స్థలంలో ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ జ్యోతిహైస్కూల్ హెడ్ మాస్టర్ , గ్రామ ఎండోమెంట్ చైర్మన్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**
**లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి**
**వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్‌లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు**
**లేఔట్ దరఖాస్తులపై సంయుక్త తనిఖీ నివేదికలను అక్టోబర్ 15లోగా సమర్పించాలి**
**జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం టౌన్,(ప్రభాతవార్త),సెప్టెంబర్ 30: లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు, ఎన్ ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ సమావేశం అనంతరం అనుమతులు మంజూరైనప్పటికీ కొంతమంది దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు కాలేదని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇకపై లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన, సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి అవసరమైన ఎన్ఓసీలు, నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.

లేఔట్‌కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.

లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు.

లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు, నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సంయుక్త పరిశీలన అవసరమైన లేఔట్లకు సంబంధించిన జాయింట్ ఇన్స్పెక్షన్ రిపోర్టులను అక్టోబర్ 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త) వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల అధికారులతో కలిసి ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, ఆయా ఇళ్ల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని ఇళ్లు ఏమైనా ఉన్నాయా, నిర్మాణ పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా, నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గారు అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన సాంకేతిక సహాయం తదితర సౌకర్యాలు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు లేదా సహాయం అవసరమైతే, అధికారులు దగ్గరుండి వాటిని పరిష్కరిస్తూ నిర్మాణ పనులు సజావుగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల అధికారులను మున్సిపల్ కమిషనర్ గారు ఆదేశించారు.

# ముగ్గురు మంత్రులున్న ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి
# దుస్థితి మారేదెప్పుడు?

**డాక్టర్ల గదులకు మాత్రం తక్షణ మరమ్మతులు..**
**రోగుల భద్రతపై మాత్రం నిర్లక్ష్యమా?**
**పెచ్చులూడుతున్న స్లాబ్‌లు..**
**బయటకొచ్చిన ఇనుప చువ్వలు..**
**భయాందోళనలో రోగులు, సహాయకులు**







ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త) జిల్లా నుంచి ముగ్గురు రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌలిక వసతుల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆసుపత్రి భవనంలోని కొన్ని ప్రాంతాల్లో స్లాబ్‌లు పెచ్చులూడి, ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వారం రోజుల క్రితం రెండు రోజులుగా కురిసిన వర్షానికే భవనం పైకప్పు తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

**రోగులకు భరోసా ఇవ్వాల్సిన ఆసుపత్రిలోనే భయానక దృశ్యాలు..**

ప్రతిరోజూ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాక ఉమ్మిడి నల్గొండ వరంగల్ అదేవిధంగా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి కూడా బాధితులు వస్తుంటారు. వందలాది మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు చికిత్స కోసం వచ్చే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనంలోనే స్లాబ్ పరిస్థితి ఇలా ఉండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పైకప్పు నుంచి కాంక్రీట్ పెచ్చులు ఊడిపోవడం, ఇనుప రాడ్లు బయటకు కనిపించడం, గోడలపై పాతబడిన ఆనవాళ్లు కనిపిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం రోగుల బంధువుల్లో నెలకొంది.

**మంత్రుల జిల్లాకి ఆసుపత్రికి మాత్రం ఈ దుస్థితి ఎందుకు?**

ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించబడుతోంది. అలాంటి జిల్లాలో ప్రజలకు అత్యవసరమైన ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్వహణపై మరింత శ్రద్ధ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మంత్రి స్థాయి ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా?..**

స్లాబ్ పూర్తిగా దెబ్బతిన్న తర్వాత మరమ్మతులు చేయడం కంటే ముందుగానే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి పునరుద్ధరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రోగులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది నిరంతరం రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి, ప్రమాదకర స్లాబ్‌లను తక్షణమే పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది.

ప్రజల ప్రాణాలతో ముడిపడిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాల విషయంలో నిర్లక్ష్యం వద్దు. ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా ఇప్పుడే చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుతున్నారు.

**డాక్టర్ల గదులకు మాత్రం తక్షణ మరమ్మతులు..**
**రోగుల భద్రతపై మాత్రం నిర్లక్ష్యమా?**

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యుల గదులు, కార్యాలయాలకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపడుతున్నప్పటికీ, రోగులు మరియు వారి సహాయకులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో పెచ్చులూడుతున్న స్లాబ్‌లు, బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు అలాగే ఉండటం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డాక్టర్ల గదులకు ప్రాధాన్యత ఇస్తున్నప్పుడు, రోగులు తిరిగే ప్రాంతాల్లో ప్రమాదకరంగా మారిన స్లాబ్‌లను కూడా వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ఆసుపత్రి సూపరింటెండెంట్ తక్షణమే స్పందించి ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**చిన్నారుల ఆరోగ్యం, పోషణే**

**వికసిత్ భారత్‌కు పునాది:**

**కొండపల్లి శ్రీధర్‌రెడ్డి**

**ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :**

దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలిచే చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే బీజేపీ పిలుపులో భాగంగా ముదిగొండ మండలం మాదాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను కొండపల్లి శ్రీధర్‌రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను సన్మానించి వారి సేవలను అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ స్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ తదితర సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి వారి



చదువు, ఆరోగ్యం, పోషణకు సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మిషన్ సాక్షం అంగన్వాడీ అండ్ పోషణ్ 2.0 కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా అదనపు పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, పోషణ-ఆరోగ్య అవగాహన, టీకాలు, ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వారికి రిఫరల్ సేవలు అందుతున్నాయని కేంద్ర ప్రభుత్వ సమాచారం పేర్కొంటోంది. అంగన్వాడీ కేంద్రాలను ఆధునిక సౌకర్యాలతో బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సాక్షం అంగన్వాడీల అభివృద్ధిలో మెరుగైన మౌలిక వసతులు, నీటి శుద్ధి సదుపాయాలు, పోషణ వాటికలు, బాలల ప్రాథమిక విద్యకు అవసరమైన సామగ్రి వంటి సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఆయన కొనియాడారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు."ఆరోగ్యవంతమైన బాల్యం-బలమైన భారతదేశానికి పునాది. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, పోషకాహారంతో, విద్యతో ఎదగాలి. వికసిత్ భారత్ నిర్మాణంలో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉంది" అని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీజేపీ మైనారిటీ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, ముదిగొండ మండల బీజేపీ ఇన్‌చార్జి, జిల్లా నాయకులు అనంతు ఉపేందర్‌గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమగాని ఎల్లారావుగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గోపిరెడ్డి నాగిరెడ్డి, వార్డు సభ్యులు పిల్లలమర్రి మల్లికార్జున్, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బోయిన ఉపేందర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పడిశాల నాగరాజు పాల్గొన్నారు.

# నీటి వృథాను తగ్గించి అధిక దిగుబడులు సాధించాలి

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 30:**

నీటి వృథాను తగ్గించి అధిక దిగుబడులు సాధించుకోవచ్చని మధిర ఏడి ఏ వాణిశ్రీ తెలిపారుమండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో మెట్ట వరి పొలంలో ఆత్మ సౌజన్యంతో పొలం బడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర సహాయ వ్యవసాయసంచాలకురాలు ఐ. వాణిశ్రీ హాజరైరు రైతులకు మెట్ట వరి సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ మెట్ట వరిలో చీడపీడల నివారణకు రసాయనిక పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. బిందు సేద్యం ద్వారా తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వల్ల నీటి వృథాను తగ్గించడంతో పాటు దిగుబడులను



పెంచుకోవచ్చని తెలిపారు. ఈ విధానంతో సుమారు 40 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని వివరించారు. అనంతరం రైతులకు సమగ్ర సస్యరక్షణ పరికరాలను పంపిణీ చేశారు. మధిర వ్యవసాయ శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా వరి సాగు పద్ధతులను అవలంబించాలని, విత్తన శుద్ధి, సరైన మోతాదులో ఎరువుల వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్ మాట్లాడుతూ వరి నాటిన 20 నుంచి 25 రోజుల తర్వాత కలుపు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆకుముడత, కాండం తొలుచు పురుగు వంటి చీడపీడలను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేప నూనె, ట్రైకోకార్డులను వినియోగించే విధానాన్ని రైతులకు వివరించారు. పొలం బడిలో సూచించిన సాగు పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంటలో ఎలాంటి సమస్య ఎదురైనా సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తగిన సలహాలు, సూచనలు అందించారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటే రెడ్డి జాగృతి ప్రధాన లక్ష్యం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి రెడ్డి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నదే రెడ్డి జాగృతి ప్రధాన లక్ష్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షులు ముప్పాని సోమిరెడ్డి అన్నారు. అశ్వారావుపేట మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో రెడ్డి జాగృతి తొలి సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు మందపాటి రాజమోహన్ రెడ్డి, అశ్వారావుపేట మండల గౌరవ అధ్యక్షులు బండి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాని సోమిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సమాజంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని, పేరు ప్రతిష్ఠ ఉన్నప్పటికీ నిరుపేద స్థితిలో జీవిస్తున్న కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి కుటుంబాలను



ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద కుటుంబాల సంక్షేమంతో పాటు యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెడ్డి జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు మందపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సమాజంలో ఐక్యత పెంపొందించడంతో పాటు పేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గుమ్మడవల్లి సమావేశంలో 16 మందితో నూతన అశ్వారావుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జగ్గవరపు ముక్కంటి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శెట్టిపల్లి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. వివిధ హోదాల్లో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## అబద్ధాలు, విద్వేషాలు, దూషణలతో కాలక్షేపం

**పరిపాలనను గాలికి వదిలేశారు : మాజీ మంత్రి**

**పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:**

అబద్ధాలు, విద్వేషాలు, దూషణలతో కాలక్షేపం చేస్తూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఆవేశానికి లోనై ఆక్రోశంతో సిరిసిల్ల సభలో కేసీఆర్, కేటీఆర్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తూ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి గౌరవం, సంస్కారం పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని కానీ అందుకు భిన్నంగా వ్యక్తిగత విమర్శలు, అసభ్య పదజాలంతో రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ విమర్శించారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాల్సిన సమయంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ, పరిపాలనలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం సిరిసిల్ల సభలో రేవంత్ రెడ్డి చేశారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

## ఘనంగా శ్రీమంత అన్నప్రాసన వేడుకలు

**మధిర ప్రభాతవార్త సెప్టెంబర్ 30**



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వైభవంగా ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. పీడీ ఏ. ప్రమీల సీడీపీఓ జి. కృష్ణజ్ఞ ఆధ్వర్యంలో ,, ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా, సంప్రదాయబద్ధంగా గర్భిణులకు శ్రీమంత వేడుకలు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ డాక్టర్ వృద్ధి వెంకటేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు గర్భిణులకు సంప్రదాయబద్ధంగా ఒడి పోసి, అక్షి తలు వేసి ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వ్యక్తి ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బచ్చువారిగూడెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మడివి నంద(35) ఈనెల 28న గొడ్లను తోలకుండా ఇంటివద్దనే మద్యం సేవించి ఉండటంతో భార్య మందలించింది. దీంతో మనస్థాపం చెందిన నంద కలుపుమందు త్రాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు వైద్యం నిమిత్తం ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్ సెల్‌కు సాలికినేని రాజశేఖర్ ఎంపిక

**పాల్వంచ, సెప్టెంబర్ 30,ప్రభాత వార్త:**

పాల్వంచ మండల విద్యాశాఖలో తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి విశేష సేవలందించిన సాలికినేని రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ..ఎఫ్ఎల్ఎన్ సెల్ (జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణ విభాగం)..లో తెలుగు విషయ నిపుణుడిగా ఎంపికయ్యారు. మండల స్థాయిలో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన రాజశేఖర్, తన ప్రతిభ, అనుభవం, సేవాభావంతో జిల్లా స్థాయిలో కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో కూడా విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి తన జ్ఞానం, అనుభవంతో మరింత కృషి చేయాలని పలువురు విద్యాశాఖ అధికారులు ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యానంబైలు ప్రధానోపాధ్యాయులు బి. ప్రకాశరావు, క్లస్టర్ వనరుల వ్యక్తి శెట్టిపల్లి ప్రభాకర్ రాజశేఖర్‌ను అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.



# అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట

**వేటగాళ్లను పట్టుకున్న అటవీశాఖ అధికారులు**

**వన్యప్రాణులను వేటాడితే కఠిన శిక్షలు తప్పవు**

**ఫారెస్ట్ రేంజ్ అధికారిణి తేజస్వి**



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):**

వన్యప్రాణిను వేటాడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అటవీశాఖ అధికారులు బుధవారం తెలిపారు. అటవీశాఖ చంద్రుగొండ రేంజ్ పరిధిలోని ఎర్రగుంట గ్రామ సమీప అటవీప్రాంతంలో వన్యప్రాణి అడవి పంది. వేటగాళ్ల వేటకు బలైందని గుర్తించామన్నారు. అటవీ సిబ్బంది జంగిల్లో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు తరసపడ్డారని. వారిని సోదా చేయగా... రక్తపు మరకలుతో మాంసపు సంచి. వేటకు ఉపయోగించిన క్లచ్ వైర్లు ఉన్నాయని. వారిని అదుపులోకి తీసుకొని. వేట జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించగా అడవి పంది మృతదేహం(కార్కస్)గా నిర్ధారించుకున్నామని. ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. అటవీ అధికారుల విచారణలో వేటగాళ్లు పనితి నరేష్. మల్ల శ్రీనివాసరావు అని పేర్కొన్నారు. అడవి జంతువుల వేటకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని. వేటగాళ్లపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం. వివిధ అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి. చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు...

**వన్యప్రాణులను వేటాడితే కఠిన శిక్షలు:**

వన్యప్రాణులను ఉచ్చులు లేదా ఇతర అక్రమ పద్ధతులతో వేటాడటం. అటవీ జంతువుల మృతదేహాన్ని కలిగి ఉండడం.వాటి మాసాన్ని విక్రయించడం. రవాణా చేయడం. చట్టరీత్యానేరమని. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని అటవీ శాఖ అధికారిణి తేజస్వి స్పష్టం చేశారు. వన్యప్రాణుల నేరం రుజువైన పక్షంలో వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1970 నిబంధనల ప్రకారం జైలు శిక్ష జరిమానా విధించబడే అవకాశం ఉందని రేంజర్ హెచ్చరించారు...

**అటవీ ప్రాంతాల్లో నిరంతర నిఘా:**

వన్యప్రాణుల సంరక్షణ కోసం తెలంగాణ అటవీశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టి. అటవీ నేరాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అటవీ సిబ్బందితో గస్తీ చర్యలను కొనసాగిస్తోందన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని. అటవీ ప్రాంతాల్లో అక్రమాలు. అక్రమ వేట సమాచారంను తెలియజేయాలని. అటవీశాఖ అధికారులు కోరారు. వేటగాళ్ల పట్టివేతలో ఎఫ్ఆర్వో తేజస్వి, డిఆర్ఓ కోలా లక్ష్మీ ృపతి, బీట్ ఆఫీసర్లు మదన్ లాల్, నరసింహారావు, బేస్ క్యాంప్ సిబ్బంది ప్రసాదు, దుర్గాప్రసాద్, ఏసు, తదితరులు ఉన్నారు.

# అడవి జంతువులను వేటాడిన ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**వేటకు ఉపయోగించిన క్లచ్ వైర్ ఇతర పరికరాలు స్వాధీనం**



**చంద్రుగొండ ప్రభాతవార్త**

అడవి పందిని వేటాడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చంద్రగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కే తేజస్వి తెలిపారు. బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యక్రమంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ... చంద్రుగొండ అటవీ రేంజ్ అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో అడవి పందిని వేటాడినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అదే సమయంలో అనుమానాస్పదంగా ఉన్న పనితి నరేష్, మల్ల శ్రీనివాసరావు, అనే ఇద్దరు వ్యక్తులు ఒక సంచితో వస్తుండటాన్ని గమనించి వారిని ఆపి తనిఖీ చేయగా. వారి వద్ద రక్తపు మరకలు సంచిలో అడవి పంది వేటకు ఉపయోగించిన క్లచ్ వైర్, లభించాయన్నారు. వెంటనే ప్రశ్నించగా అడవి పందిని వేటాడినట్టు ఒప్పుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించగా అడవి పంది మృతదేహం (కార్కస్), గుర్తించ బడిందన్నారు. వారి వద్ద నుంచి వేటకు ఉపయోగించిన సామగ్రిని, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972, అలాగే సంబంధిత అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వన్యప్రాణులను అక్రమంగా వేటాడటం, ఉచ్చులు లేదా ఇతర అక్రమ పద్ధతులతో పట్టుకోవడం, చంపడం, వాటి మాంసం లేదా మృతదేహాన్ని అక్రమంగా కలిగి ఉండటం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు. వన్యప్రాణి నేరాలకు సంబంధించి నేరం రుజువైన పక్షంలో వైడ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 లోని వర్తించే నిబంధనల ప్రకారం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉందని ఆమె తెలిపారు. వన్యప్రాణులపై జరిగే అక్రమ వేట, ఉచ్చుల ఏర్పాటు మరియు ఇతర నేరాలపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. చంద్రుగొండ అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ ప్రత్యేక నిఘా, గస్తీ, చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి అన్నారు. అడవి జంతువులను వేటాడటం, చంపడం లేదా వేటకు సంబంధించిన పరికరాలను ఉపయోగించడం చట్టరీత్యా నేరమన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని, అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# వీబి జీ రామ్ జీ పథకం ను సమర్ధవంతంగా అమలు చేయాలి

**సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు పిలుపునిచ్చిన ఎంపీడీవో సోంలాల్, ఎంపీ ఓ శాస్త్రి, ఏపీవో శ్రీ రాణి**




**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

వీబీ జీ రామ్ జీ పథకం ను సమర్ధవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో డి. సోంలాల్, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీ రాణి సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు పిలుపునిచ్చారు.కామేపల్లి రైతు వేదికలో వీబీ జీ రామ్ జీ పథకంపై బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన సమావేశంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులను ఉద్దేశించి వారు ప్రసంగించారు.ప్రజల భాగస్వామ్యంతో కొత్త పనులను గుర్తించాలని, ఆయా పనులలో కూలీల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని కోరారు. పనులలో పాల్గొనేవారు జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పథకం ద్వారా ఎల్ నినో నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా పనులను నిర్వహించాలన్నారు. ఇంకుడు గుంతలు, వివో బిల్డింగుల నిర్మాణం, పొలం బాట, డ్రైనేజీ చివరి పాయింట్ వద్ద సోక్ పీట్ల నిర్మాణం, చెరువులలో పూడిక తీత పనులు, రాళ్ల కట్టలు, గ్రేబియన్ కట్టలు, ఖండిత కందకాలు, ఊట కుంటలు, ఫారం పాండ్లు వంటి పనులను పథకం కింద చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.అందుకు సంబంధించి వారు సమావేశంలో దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పిఆర్ ఏఈ వేములపల్లి కేశవులు, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సుప్రియ, బావ్ సింగ్, భాస్కర్, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా బొబ్బల దుర్గప్రసాద్

**పాల్వంచలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా బొబ్బల దుర్గప్రసాద్ ఎన్నికయ్యారు. మంగళవారం పాల్వంచ ఇంజినీరింగ్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన స్వేరోస్ నెట్‌వర్క్ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య హాజరై మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కొండ జంపన్న, కోశాధికారిగా డి. కిషోర్, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే. సుభాని, వి. నాగరాజు, సహాయ కార్యదర్శులుగా సీహెచ్. జేస్వంత్, గణేష్, రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఏ. సుధీర్, సాయిరాం, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఏ. సంతోష్, ఎస్‌కే. షాజాలం, అధికార ప్రతినిధిగా టీ. రాంనివాస్, ప్రేరణ ఇన్‌చార్జిగా బి. కరుణాకర్ ఎన్నికయ్యారు. సమావేశంలో స్వేరోస్ నెట్‌వర్క్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కోసం గంటపాటు సామూహిక శ్రమదానం

**అక్టోబర్ 1న కొత్తగూడెంలో 'ఏక్ దిన్-ఏక్ ఘంటా-ఏక్ సాత్'**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

స్వచ్ఛత హి సేవ-2026 కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్-ఏక్ ఘంటా-ఏక్ సాత్" సామూహిక శ్రమదానం కార్యక్రమాన్ని అక్టోబర్ 1న నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. అధికారులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛత కార్మికులు తదితరులు పాల్గొని గంటపాటు సామూహిక శ్రమదానం చేపట్టనున్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కవరేజ్ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల వీరన్న

**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

నూతన వధూవరులను అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాయల వీరన్న బుధవారం ఆశీర్వదించారు.వైరా శాంతినగర్ పరుచూరి గార్డెన్ లో జరిగిన బల్లెపల్లి జయ నగర్ కాలనీకి చెందిన మల్లెల కోటేశ్వరరావు రాధా దంపతుల కుమారుడు వెంకటేష్ (శ్యామ్ సన్), కొనిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన రాయల సుధాకర్ రావు (సిద్దు) అనసూయ దంపతుల ఏకైక కుమార్తె శివాని (కేజియా) వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులను వీరన్న ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్,రాయల రామకృష్ణ,సంజీవ,రాయల కోటేశ్వరరావు,చల్లా రవి, వైరా మున్సిపాలిటీ కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# సఫాయి కార్మికుల ఆరోగ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యం

**జిల్లా పంచాయతీ అధికారి అనూష గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం**

**జడ్పీ సీఈవో నాగలక్ష్మి**



**సారపాక, ప్రభాతవార్త:**

స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా శిబిరం-2026 కార్యక్రమాన్ని సారపాక గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సఫాయి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి అనూష మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమైనవని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని, ఆ పరిశుభ్రతను కాపాడటంలో సఫాయి కార్మికులు ప్రతిరోజూ ఎంతో బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించడంతో పాటు వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య పనులు నిర్వహించే సమయంలో కార్మికులు తప్పనిసరిగా రక్షణ పరికరాలను వినియోగించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా చేతి తొడుగులు, మాస్కులు, రక్షణ పాదరక్షలు తదితర రక్షణ పరికరాలను ఉపయోగించాలని తెలిపారు. పారిశుధ్య పనుల వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సఫాయి కార్మికులకు ప్రభుత్వపరంగా అందుబాటులో ఉన్న బీమా, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమం కేవలం ఒక కార్యక్రమానికే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని అన్నారు. వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సఫాయి కార్మికులు చేస్తున్న సేవలుప్రశంసనీయమని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మి ॥ అన్నారు. గ్రామంలోని వీధులు, ప్రధాన రహదారులు, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజలు కూడా పారిశుధ్య నిర్వహణలో పంచాయతీకి సహకరించాలని కోరారు. ఇళ్ల నుంచి వెలువడే చెత్తను నిర్దేశించిన ప్రాంతాల్లోనే వేయాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత అనేది కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన గ్రామాన్ని నిర్మించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సఫాయి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు సఫాయి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరమైన సౌకర్యాలపై వివరాలు సేకరించారు. కార్మికుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, ఎంపిఓ రామకృష్ణ , సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, ఐటిసి అధికారి చెంగల్ రావు, పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రవి, సిబ్బంది, సఫాయి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి : టిపిటిఎఫ్ ఏటిఏ ఉపాధ్యాయ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 30)**




పాఠశాల విద్య సమ్మెటివ్ అసెస్మెంట్ 1!!2 పరీక్షల విధానంలో బాహ్య మూల్యాంకనము ప్రవేశ పెట్టవద్దని ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం ఉపాధ్యాయ సిబ్బంది భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుటారి రాజు ఏ టి ఏ జిల్లా ఉపాధ్యక్షుడు టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు మార్కులు ర్యాంకులు లేకుండా ప్రతి విద్యార్థిని నాన్ డిటెన్షన్ విధానంలో అమోంట్ చేయడం జరుగుతుంది. పరీక్షలు ర్యాంకులు అనే భయము ఆందోళన లేకుండా స్వేచ్ఛాయుతంగా విద్యార్థులు విద్యను అభ్యసించాలనే మనో వైజ్ఞానిక శాస్త్ర సూత్రాలకు ఈ బాహ్య మూల్యాంకనం వ్యతిరేకమైనది విద్యార్థులకు మానసిక భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది సమ్మెటివ్ ఎస్సెస్మెంట్ 1!!2 పరీక్షల జవాబు పత్రాలను పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసినట్లయితే ఏ విద్యార్థి సామర్థం ఏమిటో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడు గుర్తించి తగిన విధంగా అవసరమైన ప్రత్యేక తరగతులను నిర్వహించడం వీలవుతుంది పాఠశాల హెడ్మాస్టర్ మొదటి పర్యవేక్షణ అధికారిగా ఉంటారు లోపాలు ఉంటే సవరిస్తారు ఉపాధ్యాయ వ్యవస్థ యొక్క క్రెడిబిలిటీ విశ్వసనీయతను శంకించే విధంగా ఈ బాహ్య మూల్యాంకన పద్ధతి ఉంది ఇది సరైనది కాదు మండల విద్యా అధికారులు మండల వనరుల కేంద్రంలో బాహ్య మూల్యాంకనం చేయించడం చాలా కష్టం రెండు గదుల మండల వనరుల కేంద్రంలో సామాగ్రిని సమకూర్చడం ఉపాధ్యాయులకు ఏర్పాట్లు కల్పించడం ఇతర భోజనం వసతి కల్పించడం ఆశాధ్యమైన పని ప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు టీచర్లు మాత్రమే పని చేస్తుంటారు వారు బాహ్య మూల్యాంకనం చేయడానికి మండల విద్యా వనరుల కేంద్రాని కి వచ్చి బాహ్య మూల్యాంకనం చేయడం వలన ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలలో తరగతి గదిలో బోధనకు ఆటంకం కలుగుతుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడమే ఈ జిల్లా అధికారులకు సాధ్యపడటం లేదు ప్రతి సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్సి కామన్ ఎగ్జామ్ పేపర్లు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్నారు

ఈ విద్యా సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పాట్ వాల్యూయేషన్ సెంటర్ను ఏర్పాటు చేయాలని తరగతిగది బోధనకు ఆటంకం కలిగించే ఉపాధ్యాయుల మనోభావాలను విశ్వసనీయతను శంకించే బాహ్య మూల్యాంకనం ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నిరసన ప్రదర్శనలో ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 30)**



పోషకాహార మాసోత్సవాలు దుమ్ముగూడెం మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చిన్న పిల్లలకు అన్న ప్రసన్నాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువల ఉన్న ఆహారాన్ని చిన్నపిల్లలకు అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు స్వచ్ఛంద సంస్థలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంజుపాక కొత్తూరు కమలాపురం మీదుగా ఆర్టీసీ బస్సును నడపాలి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 30)**



భద్రాచలం నుండి తునికి చెరువు మారాయిగూడెం ఆర్లగూడెం లక్ష్మీ ॥నగరం మీదుగా నడుస్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును దుమ్ముగూడెం మండలంలోని మిగతా ఏజెన్సీ గ్రామాల ప్రజలకు ప్రయాణికులకు అనుకూలంగా ఉండే విధంగా బస్సు సర్వీసును పొడిగించాలంటూ దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు సర్పంచులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకు గురువారం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు మండలంలోని అంజుపాక బట్టిగూడెం దబ్బనూతుల కొత్తూరు కమలాపురం గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ భద్రాచలం నుండి మారాయి గూడెం మీదుగా లక్ష్మీ ॥నగరం వస్తున్న బస్ సర్వీసును అంజుపాక క్రాస్ రోడ్డు నుండి కమలాపురం మీదుగా ఆర్లగూడెం వెళ్లేలా చర్యలు చేపట్టాలని దీనివల్ల ఏజెన్సీలోని అనేక గ్రామాల ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కలుగుతుందని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు దీనికి స్పందించిన ఎమ్మెల్యే భద్రాచలం ఆర్టీసీ డిపో అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును పొడిగించేలా చర్యలు చేపడతామని సర్పంచులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ పలువురు గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం**

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:** పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు.అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు కార్డులు, చెక్కులను అందజేశారు. మండలంలోని 24 గ్రామపం చాయతీలకు చెందిన అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయగా, కళ్యాణ లక్ష్మి ్ర,షాదీ ముబారక్ పథకాల కింద 23 మంది లబ్ధిదారులకు



ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేయడంతో పాటు, ఆహార భద్రతను బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రేషన్ కార్డు ద్వారా అందే ప్రయోజనాలతో పాటు అర్హత ఆధారంగా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు లబ్ధిదారులకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం వల్ల పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థికంగా కొంత ఉపశమనం లభిస్తోందని అన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఉపయోగపడు తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష ్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సూర్య ప్రకాష్,ఎంపీడీవో ముత్యాలరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరుగంటి రమేష్ బాబు,గాదె కేశవరెడ్డి,ఊసా అనిల్ కుమార్,ఆవుల రవి, బూరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి రమేష్,జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆత్మీయురాలిగా..

**అంత్యక్రియలకు ఖర్చులకు ఆర్థిక సహాయం**

**మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ఔదార్యం**

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ఆచరణలో చేసి చూపిస్తున్నారు. పేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ, కష్టకాలంలో వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.బుధవారంమొండికుంట గ్రామానికి చెందిన సోయం బోడయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ మర్రి సంధ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు.బోడయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పేదల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న సర్పంచ్ మర్రి సంధ్యను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి,మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్,పాటి మన్మథ రెడ్డి,రామగిరి భాస్కర్, ఎంగలి బిక్షం రెడ్డి,అంబటి కర్ర శ్రీను,తెల్లం లాలయ్య పాయం ఎర్రయ్య, సోయం సాంబయ్య,సోయంవెంకన్న, పర్సిక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి**

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30**

గ్రామ పరిశుభ్రత,పారిశుద్ధ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామచం ద్రపురం గ్రామపం చాయతీ కార్యాలయంలో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎఎన్ఎం లు,ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. చెత్తను తొలగించే చేతులు, గ్రామ ఆరోగ్యాన్ని కాపాడే చేతులని పేర్కొ న్నారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, సీజనల్ వ్యాధుల నివారణపై ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపిడబ్ల్యూ లకు ఘన సన్మానం

**అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 30**

స్వచ్ఛతా హీ సేవా-2026 కార్యక్రమంలో భాగంగా ఆనందాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ముర్రం సమ్మ య్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తు ఎంపి డబ్ల్యూ(మల్టీ పర్పస్ వర్కర్స్)లకు ఈ సందర్భంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శిల చేతుల మీదుగా ఎంపి డబ్ల్యూలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి విధుల్లో భద్రత కోసం అవసరమైన పిపిఈ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను ఘనంగా సన్మాని ంచారు. ప్రజారోగ్య పరిరక్ష ణలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం వారు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని సర్పంచ్ ముర్రం సమ్మయ్య ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్య కరంగా ఉంచేందుకు పారిశుధ్య సిబ్బంది చేస్తున్న కృషిని అభినందిస్తూ వారికి భద్రతా పరికరాలు అందించడం ద్వారా వారి ఆరోగ్యం,రక్షణకు ప్రాధాన్యత కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవనబోయిన మహేష్, పంచాయతీ కార్యదర్శి వేణుప్రియ,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఖాతాదారుల నిధులు జమ చేయాలి

**ఖమ్మం పోస్టల్ డివిజన్ ఎస్పీకి సర్పంచ్ వినతిపత్రం**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 30**



నెల్లిపాక బ్రాంచ్ పోస్టాఫీస్ ఖాతాదారుల నిధుల దుర్వినియోగంపై విచారణ పూర్తయి నప్పటికీ, ఇప్పటివరకు ఖాతాదారులకు డబ్బులు జమ కాలేదని పేర్కొంటూ గ్రామ పంచాయతీ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ ఖమ్మం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ (ఎస్పీ)ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2024లో అప్పటి బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ ఖాతాదారుల డబ్బులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడంతో అప్పటి ఐపీఓ విచారణ చేపట్టి, ఖాతాదారులకు రావాల్సి న మొత్తాలను నిర్ధారించినట్లు తెలిపారు.త్వరలోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ,విచారణ జరిగి రెండేళ్లు పూర్తయి మూడో సంవత్సరం వచ్చినా నిధులు జమ కాలేదని సర్పంచ్ వివరించారు.వెంటనే చర్యలు తీసుకుని ఖాతాదారుల డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని ఎస్పీని కోరారు. దీనిపై ఎస్పీ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు జమ అయ్యేలా చర్యలు తీసుకు ంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చు వెంకటరమణ, గజ్జల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**ఎమ్మెల్యే పాయం కు ఆయకట్టు రైతుల వినతి**

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30**

మండల పరిధిలోని ప్రసిద్ధ తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరిన నేపథ్యంలో,చెరువు ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకు సాగునీరు అందించేందుకు లాకులు తెరిచే కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం తుమ్మలచెరువును సందర్శించారు.ఈ సందర్భంగా తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు చెరువు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. తుమ్మలచెరువుకు రహదారి సౌకర్యం కల్పించా లని, చెరువు వద్ద హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. అలాగే చెరువును సందర్శించే పర్యాటకులు, రైతుల సౌకర్యార్థం షెడ్డు నిర్మించాలని, చెరువుకు సంబంధించిన ప్రధాన మూడు కాలువలకు మరమ్మతులు చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు. రైతులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకు ంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, మాజీ ఎంపీపీ ఉసా అనిల్, మాజీ ఎంపిటీసీ బేతం రామ కృష్ణ, ఆవుల రవి,బచ్చు వెంకటరమణ, కొండబత్తుల ఉపేందర్,తుక్కని రాంరెడ్డి, తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్రల సేవలు అభినందనీయం

**అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు**

**అశ్వాపురం లోసఫాయి మిత్ర సురక్షా శివిర్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 30**



స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మంలో భాగంగా అశ్వాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ బానోతు సదర్ లాల్ అధ్యక్షతన సఫాయి మిత్ర సురక్షా శివిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో ముత్యాలరావు హాజరై మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య పరిరక్షణలో సఫాయి మిత్రల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.సర్పంచ్ సదర్ లాల్ మాట్లాడుతూ ఎండ, వానలను లెక్కచేయకుండా గ్రామ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. వారి ఆరోగ్యం, భద్రతకు గ్రామప ంచాయతీ తర ఫున తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అనంతరం పారి శుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వ హించి, శానిటేషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాశ రావు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, పంచాయతీ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషియన్లను నియమించాలి

**మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్30:**

సింగరేణి సంస్థ మణు గూరు ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో గైనకాలజిస్ట్, పీడియా ట్రిషియన్ వైద్యుల ను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని



టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన బుధవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన వైద్యశాల సీఎంఓ డాక్టర్ ఆర్. రాజ్ కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో యువ కార్మికులు ఎక్కువగా ఉన్నందున గైనకాలజిస్ట్, పీడియాట్రిషియన్ సేవలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల గర్భిణులు చిన్నచిన్న పరీక్షల కోసం కూడా కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారానికి ఒకసారి డెంటల్, 15 రోజులకు ఒకసారి స్కిన్, నెలకు ఒకసారి ఆర్థోపెడిక్ సర్జన్ సేవలందించాలని, ఆటోమేటిక్ సెల్ కౌంటర్ ఏర్పాటుతో పాటు డయాలసిస్ సెంటర్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. థైరాయిడ్ పరీక్షల నివేదికలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టీబీజీకేఎస్ ప్రతిపాదనలపై సీఎంఓ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగేల నాగేశ్వరరావు, పి.కె. నాగరాజు, ప్రసన్న కుమార్, కోటేశ్వరరావు, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ జాగరణలో గ్రామ దేవాలయ అర్చక శిక్ష చిన్న దేవాలయాల్లో నిత్యపూజలే లక్ష్యం

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 30**

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న దేవాలయాలు, గ్రామదేవత ఆలయాల్లో నిత్యపూజలు కొనసాగించేందుకు గ్రామ దేవాలయ అర్చక పరిషత్ తెలంగాణ-ఖమ్మం విభాగ్ ఆధ్వర్యంలో ఏన్కూరు మండలం నాచారం సిద్ధ ఆశ్రమంలో అర్చక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.డా.నాన్న ప్రేమ్ నిరంతర్ గురూజీ ఆశీస్సులతో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 5 వరకు ఏడు రోజుల పాటు శిక్షణ కొనసాగనుంది.అశ్వాపురం మండలానికి చెందిన 10 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. నిత్యపూజలు, దీపారాధన, నైవేద్యం,హోమం,గోపూజ,నవగ్రహ పూజ,ఆలయ నిర్వహణ తదితర అంశాలపై ఆచరణాత్మక శిక్షణ అందిస్తున్నారు.యోగా,ఆధ్యాత్మిక జీవన విధానంపై కూడా అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా బంజారా పరియోజన బాధ్యులు తేజావత్ నరేష్ నాయక్, అశ్వాపురం మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహా రావు,చింతల లింగయ్య, బానోత్ మంగీలా,సత్యనారాయణ,ఢిల్లీ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.